ప్రజాశక్తి


శనివారం 4 మే 2024 1

అనంతపురం శ్రీ సత్యసాయి





లెక్కకు మించి హామీలు..!



- నేతలను తమవైపు తిప్పకునేందుకు ఎర
- ధర్మవరంలో కమలం పాట్లు
- అభ్యర్థి కులంపైనా సందేహాలు ?

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

సొంత బలం లేనప్పుడు పక్క బలాన్ని లాగేసుకుని తాను బలపడాలని బిజెపి ప్రయత్నిస్తోంది. సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఉమ్మడి అనంతపురం జిల్లాలో ధర్మవరం అసెంబ్లీ నియోజకవర్గంలో బిజెపి పోటీ చేస్తోంది. ఇక్కడ కులాల వారీగానూ, మతాలపరంగానూ ఓట్లను రాబట్టుకునే ప్రయత్నాలు ముమ్మరంగా సాగుతున్నాయి. ప్రత్యర్థి పార్టీలో బలంగా ఉన్న నేతలను గుర్తించి వారికి పలు రకాలైన ఎరలు వేస్తూ తమ వైపు తిప్పుకునే ప్రయత్నాలు ముమ్మరం చేస్తోందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. బిజెపి అభ్యర్థి సత్యకుమార్ యాదవ్ కులంపైనా వైసిపి అభ్యర్థి కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సందేహాలు వ్యక్తం చేయడం చర్చనీయాంశమైంది. సత్యకుమార్ యాదవ్‌ది యాదవ కులం కాదని ఆరోపించారు. ఆయన కుటుంబపరంగా చూసుకున్నా ఆయనది యాదవ కులం కాదని చెప్పారు. ఆయన ఎన్నికల అఫడవిట్‌లోనూ ఏ కులమో చూపించకుండా బిసి బి అని ప్రకటించుకున్నారని తెలిపారు. వాస్తవానికి యాదవ కులమైతే బిసి డి కింద రావాల్సి ఉంటుందని కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి చెప్పారు. ఈ రకంగా సత్యకుమార్ యాదవ్ కులంపైనా వివాదం నడుస్తోంది. బిజెపి మాత్రం యాదవ, కురబ కులాలకు చెందిన నాయకులను బిజెపిలో చేర్చుకుంటోంది. అందుకు పెద్దఎత్తున అనేక వాగ్దానాలను వారికిస్తున్నట్టు ప్రచారం నడుస్తోంది. ఇక్కడ గెలుపొందితే కేంద్రంలోనూ తమ ప్రభుత్వమే వస్తుంది కాబట్టి అధికారంలోకి వచ్చాక పెట్రోల్ పంపులు, కేంద్ర ప్రభుత్వం ద్వారా అందే సబ్సిడీలను అందిస్తామని చెబుతూ ఎరలు వేస్తున్నారన్న ఆరోపణలు జోరుగా సాగుతున్నాయి. అదే విధంగా మతాన్ని బూచిగా చూపించి ఎన్నికల్లో లబ్ధిపొందే ప్రయత్నాలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ ప్రచారాన్ని చాపకింద నీరులాగా తీసుకెళ్లేందుకు ఇతర ప్రాంతాల నుంచి సుమారు రెండు వేల మందిని ధర్మవరం తీసుకొచ్చినట్టు రాజకీయవర్గాల్లో చర్చ నడుస్తోంది. వాస్తవానికి బిజెపికి ఇక్కడ అంతటి బలం లేదు. 2019 ఎన్నికల్లో స్వతంత్రంగా పోటీ చేస్తే వెయ్యి ఓట్లు కూడా రాలేదు. ఇప్పుడు పొత్తుల్లో భాగంగా బిజెపికి ఈ సీటును కేటాయించుకున్నారు. స్థానికంగానున్న మాజీ ఎమ్మెల్యే జి.సూర్యనారాయణ అభ్యర్థి అంటూ ముందుగా ప్రచారం చేసి చివరి నిమిషంలో అభ్యర్థిని మార్చింది. సత్యకుమార్‌కు ఈ నియోజకవర్గంతో ఎటువంటి సంబంధం లేనప్పటికీ తీసుకొచ్చి పెట్టడంతో ముందు నుంచి ఉన్న నాయకులు దూరంగా ఉంటూ వస్తున్నారు. దీంతో టిడిపి బలంపైనే ఆధారపడి పోటీకి సిద్ధపడింది. అయితే టిడిపిలోనూ ముందు నుంచి అనేక గ్రూపులున్నాయి. ఈ గ్రూపుల్లో ఎవరు బిజెపికి సహకరిస్తారో.. ఎవరు సహకరించరో అన్న అయోమయ పరిస్థితి నెలకొంది. బిజెపి అధినాయకత్వం సత్యకుమార్‌ను గెలిపించేందుకు సర్వశక్తులూ ఒడ్డేందుకు సిద్ధపడుతోంది. ఈ మేరకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా సైతం ధర్మవరం ప్రచారానికి విచ్చేస్తుండటం గమనార్హం. ఈ నెల 5వ తేదీన ధర్మవరం పట్టణంలో అమిత్ షా పర్యటను జరగనుంది. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను ఇప్పటికే బిజెపి నాయకులు చేస్తున్నారు.



పుట్లూరు ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు వద్ద మండుటెండలో పింఛను కోసం వేచి ఉన్న వృద్ధులు

అదే కష్టం..!

- పింఛనుదారులకు తొలగని ఇబ్బందులు
- బ్యాంకుల వద్ద పడిగాపులు

ప్రజాశక్తి-పుట్లూరు, నార్పల

పింఛనుదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో పింఛన్ సొమ్మును ప్రభుత్వం బ్యాంకు ఖాతాలకు జమ చేసింది. ఈ పరిస్థితుల్లో ఖాతాలో పడిన సొమ్మును తీసుకునేందుకు వృద్ధులు, వికలాంగులు ఆపసోపాలు పడుతున్నారు. శుక్రవారం నాడు కూడా బ్యాంకుల వద్ద పింఛన్‌దారుల పడిగాపులు కన్పించాయి. మండల కేంద్రంలోని ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ గంటల తరబడి పింఛనుదారులు వేచి ఉన్నారు. ఈ మండల వ్యాప్తంగా 4003మందికి బ్యాంక్ ఖాతాల్లో పింఛన్లు జమ చేసినట్లు అధికారులు చెబుతున్నారు. వీరిలో కొందరు మాత్రమే నగదును విత్‌డ్రా చేసుకున్నారు. చాలా మంది ఖాతాలు పని చేయకపోవడం, ఏ ఖాతాలో డబ్బులు పడిందో తెలియకపోవడం, ఈకేవైసీ తదితర సమస్యలతో డబ్బులు తీసుకోవడం సాధ్య పడలేదు. ఇక గ్రామాల్లో బ్యాంకులు లేకపోవడంతో మండల కేంద్రానికి రావాల్సిన పరిస్థితులు ఉన్నాయి. గ్రామాల్లో ఆటోల్లో మండుటెండల్లో ప్రయాణం చేసి మండల కేంద్రంలోని

మిగతా 3లో

రాష్ట్రానికి అడుగడుగునా బిజెపి ద్రోహం

- ఎన్నికల్లో ఓడించి బుద్ధి చెప్పాలి
- సిపిఎం శ్రీసత్యసాయి జిల్లా కార్యదర్శి ఎం.ఇంతియాజ్



విలేకరులతో మాట్లాడుతున్న ఎం.ఇంతియాజ్

ప్రజాశక్తి-కదిరి టౌన్

విభజనతో నష్టపోయిన రాష్ట్రానికి ప్రత్యేక హోదా, రైల్వే జోన్, రాజధాని, ప్రత్యేక ప్యాకేజీ వంటివి అమలు చేయకుండా తీరని ద్రోహం చేసిన బిజెపి, దానికి మద్దతుగా ఉన్న పార్టీలను వచ్చే ఎన్నికల్లో ఓడించాలని సిపిఎం శ్రీ సత్యసాయి జిల్లా కార్యదర్శి ఎం.ఇంతియాజ్ ఓరట్లకు పిలుపునిచ్చారు. శుక్రవారం కదిరి పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజలపై అన్ని రూపాల్లోనూ భారాలు మోసిందన్నారు. గ్యాస్ పెట్రోల్, డీజిల్, నిత్యావసర వస్తువులు ఇలా అన్నింటి ధరలను పెంచేసిందన్నారు. కార్పొరేట్లకు ఊడిగం చేస్తూ పదేళ్లుగా పాలన సాగిస్తోందన్నారు. నిరుద్యోగం, విద్యా, వైద్యం, ఉపాధి కనీస వేతనాల సమస్యలు

మిగతా 3లో

ఎన్నికలపై నిరంతర పర్యవేక్షణ

కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా॥వి.వినోద్ కుమార్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

సాధారణ ఎన్నికలు – 2024 కోసం ఏర్పాటు చేసిన జిల్లా కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి పర్యవేక్షణ పకడ్బందీగా జరగాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా॥వి.వినోద్ కుమార్ తెలిపారు. శుక్రవారం నాడు అనంతపురం కలెక్టరేట్‌లోని జిల్లా కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను ఎస్పీ అమిత్ బర్దర్‌తో కలసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో రిజిస్టర్లు సజావుగా నమోదు చేయాలన్నారు. వెబ్ క్యాస్టింగ్‌ను ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆదేశించారు. చెక్ పోస్ట్ లైవ్ స్ట్రీమింగ్, ఎఫ్ఎసీ

మిగతా 3లో

హామీలిచ్చి.. అమలు మరచి..!

- 2019 ఏప్రిల్ 4న 'పురం' బహిరంగ సభలో వరాలిచ్చిన జగన్
- పురానికి దక్కని జిల్లా కేంద్రం
- మెడికల్ కళాశాల తరలింపు
- కొత్త పరిశ్రమల ఊసే లేదు



2019 ఎప్రిల్ 4న పురంలో జరిగిన సభలో జిల్లా కేంద్రం చేస్తానని హామీ ఇస్తున్న జగన్‌మోహన్‌రెడ్డి (ఫైల్ ఫోటో)



ప్రజాశక్తి-హిందూపురం

2019 ఎన్నికల సమయంలో హిందూపురంలో నిర్వహించిన బహిరంగ సభలో ప్రతిపక్ష నాయకుని హోదాలో వైఎస్.జగన్మోహన్‌రెడ్డి పురానికి పలు హామీలు ఇచ్చారు. అందులో ప్రతి పార్లమెంట్ కేంద్రాన్ని జిల్లా కేంద్రం చేస్తామన్నారు. హిందూపురం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి అనుబంధంగా మెడికల్ కళాశాల మంజూరు చేస్తామన్నారు. పారిశ్రామిక వాడగానూ అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక ఈ హామీలు అమలుకు నోచుకోలేదు. రాష్ట్రంలో మిగిలిన పార్లమెంట్ కేంద్రాలు జిల్లా కేంద్రాలుగా రూపాంతరం చెందినా హిందూపురం మాత్రం కాలేదు. హిందూపురానికి మంజూరైన మెడికల్ కళాశాల కూడా పక్క నియోజకవర్గానికి వెళ్లింది. ఇలా హిందూపురం అభివృద్ధికి జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన చాలా వరకు హామీలు నెరవేరలేదనే విమర్శ వ్యక్తం అవుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో ఐదేళ్లు గడిచిన తర్వాత 2024 ఎన్నికల శంఖారావంలో భాగంగా

మిగతా 3లో

తండ్రి మృతితో అనాథలుగా మారిన చిన్నారులు

ప్రజాశక్తి-నార్పల

మండల కేంద్రంలోని కోటవీధిలో నివాసం ఉండే దస్తగిరి (64) మృతిచెందడంతో పిల్లలు హాజీబు, ఇమామ్‌వలి అనాథలుగా మారారు. వివరాల్లోకి వెళితే.. కోటవీధిలో నివాసం ఉండే మోదిన్‌కు గతంలోనే భార్య చనిపోయింది. దీంతో పదో తరగతి చదువుతున్న కూతురు హాజీబు, ఏడవ తరగతి చదువుతున్న కుమారుడు ఇమామ్ వలితో కలిసి నివాసం ఉండేవారు. కేవలం వృద్ధాప్య పింఛన్‌తోపాటు ఇరుగుపొరుగువారి సహాయ, సహకారాలతో కుటుంబాన్ని పోషించుకునేవాడు. అయితే దస్తగిరి కొద్దికాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఉండేవాడు. ఈనేపథ్యంలో శుక్రవారం మధ్యాహ్న పరిస్థితి విషమించి మృతిచెందాడు. దీంతో పిల్లలు అనాథలయ్యారు. కుమార్తె హాజీబు కడప జిల్లా వేంపల్లి మైనార్టీ గురుకుల పాఠశాలలో చదువుతోంది. ఈమె ఇటీవల విడుదలైన 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో 450 మార్కులతో పాసైంది. అలాగే కుమారుడు ఇమామ్‌వలి గార్లదిన్నె మైనార్టీ గురుకుల పాఠశాలలో 7వ తరగతి చదువుతున్నాడు. తల్లిదండ్రులు మృతిచెందడంతో అనాథలుగా మారారు. ఎవరైనా పెద్ద మనసుతో ఆదుకుని చదివిస్తే ఉన్నత విద్యను అభ్యసిస్తామని చిన్నారులు కోరుతున్నారు.



అనాథలుగా చినారులు హాజీబు, ఇమామ్ వలి

ప్రకాష్‌రెడ్డీ.. చేతనైతే వలసలు ఆపుకో..

మాజీ మంత్రి పరిటాల సునీత

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డికి చేతనైతే మీ పార్టీలో వలసలు ఆపుకోవాలని మాజీ మంత్రి పరిటాల సునీత సవాల్ విసిరారు. రాప్తాడు నియోకవర్గంలో వైసిపి నుంచి టిడిపిలోకి వలసలు కొనసాగుతున్నాయి. తాజాగా అనంతపురంలోని క్యాంప్ కార్యాలయంలో 90 కుటుంబాల వారు వైకాపా నుంచి టిడిపిలో చేరారు. పరిటాల సునీత సమక్షంలో ఆత్మకూరు మండలం పి.యాలేరు గ్రామం నుంచి 18 కుటుంబాలు, వై.కొత్తపల్లి గ్రామం నుంచి 2 కుటుంబాలు, కనగానపల్లి మండలం కోనాపురం గ్రామం నుంచి 11 కుటుంబాలు, తగరకుంట గ్రామం నుంచి 5 కుటుంబాలు, చెన్నేకొత్తపల్లి మండలం, ప్యాదిండి గ్రామం నుంచి 11 కుటుంబాలు, రామగిరి మండలం, దుబ్బార్లపల్లి గ్రామం నుంచి ఒక ముఖ్య నాయకుడు, పెద్ద కొండాపురం గ్రామం నుంచి 5 కుటుంబాల వారు తెలుగుదేశం పార్టీలో చేరారు. అలాగే అనంతపురం క్యాంప్ కార్యాలయంలోనే పరిటాల సిద్దార్థ సమక్షంలో అనంతపురం రూరల్ మండలం ఉప్పరపల్లి గ్రామం నుంచి 20 కుటుంబాలు, కనగానపల్లి మండలం నరసంపల్లి గ్రామం నుంచి 11 కుటుంబాల వారు పార్టీలో చేరారు. వీరికి టిడిపి కండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ ఎన్నికలకు ఇక 10 రోజులు కూడా గడువు లేదని, పార్టీలోకి కొత్తగా వచ్చిన వారు అనుక్షణం ప్రజల మధ్యనే ఉండాలన్నారు. వీలైనంత మందిని టీడీపీ వైపు వచ్చేలా చేయాలన్నారు.



పార్టీలోకి చేరిన వారితో మాజీ మంత్రి పరిటాల సునీత

అభివృద్ధి కావాలంటే 'బాబు' రావాలి

జెసి అస్మిత్‌రెడ్డి

ప్రజాశక్తి-పెద్దపప్పూరు

మీ పిల్లల భవిష్యత్తు బాగుపడటంతోపాటు రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే వచ్చే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి జెసి అస్మిత్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం పెద్దపప్పూరు మండలంలోని చీమలవాగుపల్లి, నరసాపురం, వసులూరు, పెద్దయక్కులూరు, దేవుని ఉప్పలపాడు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకుని భావితరాల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలన్నారు. ఎందుకంటే చంద్రబాబు సిఎం అయ్యాక తొలి సంతకం మెగా డీఎస్సీ పైనే పెడతారన్నారు. కావున ప్రతి ఒక్కరూ వచ్చే ఎన్నికల్లో టిడిపి ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా అంబికా లక్ష్మీనారాయణ, సిఎంగా చంద్రబాబును ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రామకృష్ణారెడ్డి, భాస్కర్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, నరసాపురం భాస్కర్‌రెడ్డి, పెద్దయక్కులూరు పెద్దిరెడ్డి, విష్ణువర్దన్‌రెడ్డి, ప్రతాపరెడ్డి, కుష్మారెడ్డి, నారాయణరెడ్డి, రామ్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు. కాగా తాడిపత్రి పట్టణంలోని ఓంశాంతినగర్‌లో జెసి పవన్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో టిడిపికి ఓటు వేయాలని కోరారు. ఎమ్మెల్యేగా జెసి అస్మిత్‌రెడ్డి, ఎంపీగా అంబికా లక్ష్మీనారాయణను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.



ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న జెసి అస్మిత్‌రెడ్డి

తాటాకుచప్పుళ్లకు భయపడం..

టిడిపి బీసీ నాయకుల ఆగ్రహం

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

వైసిపి నాయకులు, ఎమ్మెల్యే అభ్యర్థి అనుచరులు చేస్తున్న తాటాకు చప్పుళ్లకు ఎవరూ భయపడరని టిడిపి బీసీ నాయకులు పోతుల లక్ష్మీనరసింహులు, వడ్డే వెంకటేష్, కడియాల కొండన్న హెచ్చరించారు. శుక్రవారం నగరంలోని అర్బన్ టిడిపి కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ అనంత వెంకటరామిరెడ్డి తన అంగబలం, డబ్బుబలంతో గెలవాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రశాంతతకు మారుపేరుగా ఉన్న అనంతలో అలజడులు సృష్టిస్తున్నారని విమర్శించారు. అర్బన్‌లో దగ్గుపాటి పోటీ చేస్తున్నారని చెప్పినప్పటి నుంచి ఆయన మీద వ్యక్తిగతంగా ట్రోల్స్ చేస్తున్నారని మండిపడ్డారు. ఎప్పుడో 15 సంవత్సరాల క్రితం జరిగిన హత్య కేసులో దగ్గుపాటి ఉన్నారని చెబుతున్న నాయకులు, ఈ 15 ఏళ్లలో ఎప్పుడూ ఆయన పేరు ఎందుకు ప్రస్తావించలేదని ప్రశ్నించారు. దగ్గుపాటికి వస్తున్న జనాదరణ చూసే ఇవన్నీ చేస్తున్నారని విమర్శించారు. మీరెన్ని కుట్రలు చేసినా దగ్గుపాటి 20 వేల మెజార్టీతో గెలవబోతున్నారని నాయకులు అన్నారు. మరోసారి టీడీపీ నాయకుల్ని అక్రమ కేసుల్లో ఇరికిస్తే సహించేది లేదని హెచ్చరించారు.

ప్రశాంత ఎన్నికలకు సహకరించాలి : డీఎస్పీ

ప్రజాశక్తి-అనంతపురం క్రైం

ప్రశాంత ఎన్నికలకు అందరూ సహకరించాలని అనంతపురం రూరల్ డీఎస్పీ బి.వి.శివారెడ్డి విజ్ఞప్తి చేశారు. ఎస్పీ అమిత్‌బర్దర్ ఆదేశాల మేరకు కొడిమి, నరిసినేకుంట గ్రామాల్లో పర్యటించి అవగాహన సదస్సులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా సంకల్పించామన్నారు. ఇందుకోసం పోలింగ్ రోజు ప్రశాంత వాతావరణం కల్పిస్తామని, ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా ఓటుహక్కు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సబ్ డివిజనల్ స్పెషల్ పార్టీ పోలీసులు పాల్గొన్నారు.



పోలింగ్ స్టేషన్‌ను తనిఖీ చేస్తున్న రూరల్ డీఎస్పీ బివి శివారెడ్డి

దివ్యాంగులకు రూ.6వేల పింఛను హర్షణీయం


పామిడి : దివ్యాంగులకు చంద్రన్న పింఛన్ పథకం కింద రూ.6వేలు ఇచ్చేందుకు టిడిపి హామీ ఇవ్వడం హర్షణీయమని దివ్యాంగ సంఘం నాయకులు అన్నారు. ఈమేరకు శుక్రవారం మండల కేంద్రంలోని బ్రాహ్మణ వీధిలో విభిన్న ప్రతిభావంతుల జిల్లా అధ్యక్షుడు అప్పన్నగారి కుమార్ ఆధ్వర్యంలో చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు అధికారంలోకి రాగానే వికలాంగులకు రూ.6వేలు, సాధారణ పింఛన్ రూ.4వేలు అమలు చేస్తామనడం శుభపరిణామం అన్నారు. కావున దివ్యాంగులందరూ వచ్చే ఎన్నికల్లో ఎన్‌డిఎ కూటమి అభ్యర్థులకు ఓటు వేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగులు సుదర్శన్, సర్వేష్, కేశవాచారి, నరసింహులు, రామయాదవ్, సాంబయ్య, వంకరాజుకాలవ కేశవ, రహంతుల్లా, బొమ్మా మోహన్, శ్రీరాములు, నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.



చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న దివ్యాంగులు

బ్యాంకు వద్ద సౌకర్యాలు కల్పించాలి : సిపిఎం

పుట్లూరు : పంట రుణాల రెన్యూవల్ కోసం బ్యాంకు వద్దకు వచ్చే రైతులకు సౌకర్యాలు కల్పించాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం మండల కేంద్రంలోని ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు మేనేజర్ హుస్సేన్‌పీరాకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ ఎండలు మండుతున్న నేపథ్యంలో పంట రుణాల రెన్యూవల్ కోసం బ్యాంకు వద్దకు వచ్చే రైతుల సౌకర్యార్థం నీడ, తాగునీరు, కుర్చీలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ నాయకులు ఎస్.సూరి, ఏపి రైతుసంఘం మండల కార్యదర్శి వెంకటచౌదరి, అధ్యక్షులు టి.పెద్దయ్య, రైతుసంఘం మండల నాయకులు భాస్కర్‌రెడ్డి, సుబ్బరాయుడు, వెంకటనారాయణ, వేమయ్య, చిన్న వేమయ్య, రైతులు పాల్గొన్నారు.



బ్యాంకు మేనేజర్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న సిపిఎం నాయకులు

22 మంది వాలంటీర్లు రాజీనామా

పుట్లూరు : మండలంలోని ఎస్.గూడూరు, కందికాపుల పంచాయతీలకు చెందిన 22 మంది వాలంటీర్లు రాజీనామా చేసినట్లు ఎంపిడిఒ దస్తగిరి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్.గూడూరులో 9, కందికాపులలో 13 మంది రాజీనామా చేశారన్నారు.

నేరాలు ఘోరాలు

తమ్ముడిని హతమార్చిన అన్న



మృతిచెందిన రామకృష్ణారెడ్డి

గుంతకల్లు : మద్యం మత్తులో ఓ అన్న తమ్ముడినే హతమార్చిన ఘటన గురువారం అర్ధరాత్రి మండలంలోని నాగసముద్రం గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. గ్రామానికి చెందిన నారాయణరెడ్డికి పుట్టుకతోనే మతిస్థిమితం సరిగా ఉండేది కాదు. తమ్ముడు రామకృష్ణారెడ్డి (33)కి పుట్టు చెవుడు. ఇతను కూలి పనులు చేసుకుని కుటుంబాన్ని పోషించుకునేవాడు. వీరి సోదరి బాలమ్మ అదే గ్రామంలోనే వివాహం చేసుకుంది. ఈనేపథ్యంలో గురువారం బాలమ్మ తన నివాసంలో చికెన్ వండి ఇద్దరి తమ్ముళ్లను భోజనానికి పిలిచింది. అక్కడికి ఇద్దరూ వెళ్లి గొడవ పడినట్లు తెలిపారు. అది మనసులో పెట్టుకున్న నారాయణరెడ్డి అతిగా మద్యం తాగి రాత్రి మంచంపై నిద్రిస్తున్న రామకృష్ణారెడ్డిని కట్టెతో తలపై బాది చంపేశాడు. శుక్రవారం ఉదయం విషయం తెలుసుకున్న రూరల్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని బంధువులు ఇచ్చిన సమాచారం మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

అగ్నికి ఆహుతైన అరటి, మామిడి

నార్పల : మండల కేంద్రానికి చెందిన రైతు ఎస్.చెన్నారెడ్డి తోటలో శుక్రవారం అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో మూడున్నర ఎకరాల్లో ఉన్న అరటి, మామిడి తోట పూర్తిగా దగ్ధమైంది. దీంతోపాటు తోటలో ఉన్న డ్రిప్పు కూడా అగ్నికి ఆహుతయ్యాయి. దీంతో సుమారు రూ.12 లక్షల మేర ఆస్తి నష్టం సంభవించినట్లు బాధిత రైతు వాపోయాడు. ప్రభుత్వము ఆదుకోవాలని రైతు కోరాడు.

ప్రశాంతంగా పోస్టల్ బ్యాలెట్ పోలింగ్

తాడిపత్రి రూరల్ : ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ సాగినట్లు ఎన్నికల అధికారి తెలిపారు. శుక్రవారం రూరల్ పరిధిలోని మోడల్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన రెండు పోలింగ్ కేంద్రాల్లో అధికారులు ఓటుహక్కు వినియోగించుకున్నారు. 2064 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటుహక్కును వినియోగించుకోవాల్సి ఉండగా శుక్రవారం 167 మంది వినియోగించుకున్నట్లు తెలిపారు.

రైతులకు గొడుగులు పంపిణీ

వజ్రకరూరు : అభయ ఫౌండేషన్ సహకారంతో జై కిసాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పంట పొలాలకు వెళ్లి పనులు చేస్తున్న రైతన్నలకు శుక్రవారం ఉచిత గొడుగులు పంపిణీ చేశారు. తీవ్రమైన ఎండలో వ్యవసాయం చేస్తూ పౌర సమాజానికి ఆహారాన్ని అందించే రైతన్నలకు గొడుగులు పంపిణీ చేయడం హర్షించదగ్గ విషయమని జై కిసాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాగమల్లి ఓబులేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో సుందరీస్, రైతన్నలు పాల్గొన్నారు.



గొడుగులు పంపిణీ చేస్తున్న దృశ్యం

ఉద్యోగాలకు గేట్స్ విద్యార్థుల ఎంపిక

గుత్తి : గేట్స్ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థులు క్యాంపస్ సెలక్షన్స్‌కు ఎంపికయ్యారు. ఇండోర్ కు చెందిన క్యాపిటల్ వయా మల్టీనేషనల్ కంపెనీ నిర్వహించిన క్యాంపస్ సెలక్షన్లలో గేట్స్ కళాశాల లోని బిటెక్, ఎంబీఏ చదువుతున్న నలుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. వీరు కంపెనీలో రిలేషన్‌షిప్ ఎగ్జిక్యూటివ్ లుగా బాధ్యతలు చేపట్టనున్నారు. వీరికి ప్రారంభంలోనే వార్షిక వేతనం రూ.3లక్షలు ఇవ్వనున్నట్లు కళాశాల ప్లేస్‌మెంట్ అధికారి తెలిపారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల యాజమాన్యం కరస్పాండెంట్ వికె.పద్మావతమ్మ, డైరెక్టర్ శ్రీవాణి ,ప్రిన్సిపాల్ డాక్టర్ సురయ అభినందించారు



ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులు

పారదర్శకంగా ఈవీఎంల ర్యాండమైజేషన్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

అత్యంత పారదర్శకంగా ఈవీఎంల ర్యాండమైజేషన్ కార్యక్రమాన్ని పూర్తి చేశామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా॥వి.వినోద్‌కుమార్ తెలిపారు. అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో శుక్రవారం నాడు అనంతపురం పార్లమెంటరీ నియోజకవర్గానికి సంబంధించి సప్లమెంటరీ ఈవీఎంల ర్యాండమైజేషన్ ప్రక్రియను ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సప్లమెంటరీ బ్యాలెట్ యూనిట్‌లకు సంబంధించి 2,350 బ్యాలెట్ యూనిట్‌ల ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తి చేశామన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థుల సమక్షంలో ఈఎంఎస్ 2.0 సాఫ్ట్‌వేర్‌లో ఆన్‌లైన్ ద్వారా అత్యంత పారదర్శకతతో నిర్వహించామన్నారు.

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE, GOOTY
I.A.No.611/2022 in O.S.NO. 353/2022

Between:
B.Pakkirappa ...Petitioner/Plaintiff
V/s
C.Subbaiah ...Respondant/Defendant

Notice to Respondant

To,
C.Subbaiah S/o C.Ramiah, R/of D/No:17/804-B, Guntakal Town & Mandal, Anantapur Dist.

పై నెంబరు కేసులో ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం 10-05-2024వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆరోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
టి.ధనుంజయ, పిటిషనర్ పరం వకీలు
గుత్తి, సెల్ : 9885896307

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE, GOOTY
O.S.NO. 353/2022

Between:
B.Pakkirappa ...Plaintiff
V/s
C.Subbaiah ...Defendant

Notice to Defendant

To,
C.Subbaiah S/o C.Ramiah, R/of D/No:17/804-B, Guntakal Town & Mandal, Anantapur Dist.

పై నెంబరు కేసులో ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం 10-05-2024వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆరోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
టి.ధనుంజయ, వాదిపరం వకీలు
గుత్తి, సెల్ : 9885896307

IN THE COURT OF THE Ist.Addl.JUNIOR CIVIL JUDGE, ANANTAPURAMU
O.S.NO. 208/2021

Between:
Kalva Shanthi ...Plaintiff
And
Gonuguntla Adinarayana ...Defendant

Notice to Defendant

To,
Gonuguntla Adinarayana S/o G.chinna Venkatiah Retd Employee(VRS) Junior Engineer BSNL, R/of D/No:6-1-660, Kovvur Nagar, Anantapur.

పై నెంబరు కేసులో ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం 06-05-2024వ తేది ఉదయం 10:30గం॥లకు వాయిదా వేసినారు. ఆరోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
G.LAKSHMI NARAYANA Reddy, Advocate,
Anantapur, Cell: 9441118384

IN THE COURT OF THE PRL DISTRICT JUDGE, ANANTAPURAMU
I.A.No.1643/2023 in A.S.NO.Nil/2023

Between:
1.S.P.Shahanaz
2.S.P.Mahaboob Basha
...Appellants/Defendants 6&7
V/s
Y.T Promod and others
...Respondants/plaintiff/Defendants 1to5

Notice to Respondant No.1,2,3,4,5,&6

R1: Y.T. Pramod S/o Nagendra Sharma, Student, R/o D.No.12-115-2, Say Nagar, Ananthaupramu.
R2: Y.T.Nagendra Sharma, S/o T. Venkatachalam, , Employee S.P. High School, Nyamaddala village, C.K.Palli Mandal.
R3: S.Dada Peer (died) By L.Rs. R4 to R6
R4: Apsara Banu W/o S.Dada Peer,
R5: Aftreen Sulthana, Student.
R6: Ghousis Nikanth, Student
4 to 6 are R/o Flat No. 202, 2nd Floor , Bulle Nerappa Enclave, 80 Feet Road, Sangamesh Nagar, Ananthapuramu.

పై నెంబరు కేసులో రెస్పాండెంట్స్ అయిన మీ హాజరు నిమిత్తం 10-05-2024వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆరోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
S.MOHAMMAD ILIYAZ, Advocate,
Anantapur,Cell: 7386790586

మహారాజశ్రీ మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు, అనంతపురం
I.A.No.600/23 to I.A.603/2023 in O.S.No. 359/2017

Between:
బాలగొండ ఎల్లమ్మ ...వాది
V/S
తలారి రాజప్ప మరియు ఇతరులు ...ప్రతివాదులు
5. గాయత్రి W/o లేట్ టి. పెద్ద రామంజినేయులు
6.లావణ్య D/o లేట్ టి. పెద్ద రామంజినేయులు
7.అనిత D/o లేట్ టి. పెద్ద రామంజినేయులు
8.సింధు D/o లేట్ టి. పెద్ద రామంజినేయులు
9.పల్లవి D/o లేట్ టి. పెద్ద రామంజినేయులు
పై అందరిది డోర్ నెం. 2/9 సనప గ్రామం, ఆత్మకూరు మండలం, అనంతపురం (జిల్లా)

పై పిటీషన్స్‌లో ప్రతివాదులు 5నుండి 9 వరకు కోర్టులో హాజరు నిమిత్తం 8-5-2024వ వేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. కావున మీరందురు కాని వకీలు ద్వారా కానీ హాజరై అక్షేపణలు ఉన్న యెడల తెలువుకొనవలెను. అట్లు హాజరు కాని యెడల పిటీషన్స్ మీ పరోక్షముగా తీర్మానించెదరు.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
కె.ఎల్.ఎన్ ప్రసాద్,
న్యాయవాది,అనంతపురం

మహారాజశ్రీ గౌరవ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, కదిరి
I.A.No:727/2023 in O.S.No. 264/2021

Between:
గంపా వెంకటరమణ S/o నడిపి సుబ్బయ్య, 62 సం॥లు, డోర్ నెం:2-105, వీరప్పగారిపల్లి గ్రామం, H/o కుర్లి, తలుపుల మండలం. ...పిటీషనర్/వాది

మరియు

షేక్ షమీవుల్లా S/o సుభహాన్, 46 సం॥లు, డోర్ నెం:2/19, తాళ్ళకాలువ గ్రామం, H/o వేపరాల, గాండ్లపెంట మండలం. ...రెస్పాండెంటు/ప్రతివాది

రెస్పాండెంటు/ప్రతివాదికి దావా సమను

పై కేసులో పై కోర్టు వారు మీ హాజరు నిమిత్తం 15/05/2024 వ తేదిన వాయిదా వేసి ఉన్నారు. కావున మీరు 15/05/2024 వ తేదిన ఉదయం 10:30 గం॥లకు స్వయంగా గాని, లేక వకీలు ద్వారా గానీ పై కోర్టు వారి ఎదుట హాజరు కావలెను. అట్లు హాజరు కాని పక్షంలో పై దావాను మీ పరోక్షమున తీర్మానము చేయుదురని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది:15/05/2024
స్థలం:కదిరి

పి.సి.భైరవప్రసాదు,
పిటీషనర్/వాదితరుపు వకీలు, కదిరి.

In the Court of The Addl. Junior Civil Judge:Kadiri
O.S.No:189/2018

Between:
Gajjala vemanarayana Reddy ...Plaintiff
And
Chinthalaiah Gari Raghunatha Reddy ...Defendant

దావా సమను నోటీసు

పై వాజ్యములో మిమ్ములను ప్రతివాదిగా గజ్జల వేమనారాయణ రెడ్డి పై దావాలో చింతలయ్యగారి రఘునాథ రెడ్డి S/o సి.వెంకటరెడ్డి, వ్యవసాయం N.S.P.Kottala ముదిగుబ్బ మండలం.పై దావాలో మీకు నోటీసు జారి నిమిత్తం 7/05/2024 వ తేదిన మీ హాజరు నిమిత్తం 10:30గం॥లకు పై కోర్టు వారి ఎదుట హాజరు కావలెయునని ఘనమైన కోర్టు వారు ఉత్తర్వులు జారి చేసి యున్నారు. సదరు 07/05/2024 వ తేదిన స్వయంగా గాని లేదా వకీలు ద్వారా కాని హాజరు కావలెను. అట్లు హాజరు కాని ఎడల పై దావాను మీ పరోక్షమున తీర్మానము చేయుదురని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది:07/05/2024
స్థలం:కదిరి

పూల శ్రీనివాసులు, అడ్వకేట్,
కదిరి.సెల్:8074731013

వాలంటీర్లు రాజీనామా

ప్రజాశక్తి - ముదిగుబ్బ

మండలంలోని గాండ్లవారిపల్లి సచివాలయ పరిధిలోని వాలంటీర్లు శుక్రవారం రాజీనామా చేశారు. సచివాలయ పరిధిలోని11 మంది వాలంటీర్లు తమ రాజీనామా లేఖను సచివాలయాల సెక్రటరీలకు అందజేశారని ఎంపీడీవో నాగ శేషాచల రెడ్డి తెలిపారు.

KANAKADURGA FINANCE LIMITED
(RBI ద్వారా గుర్తింపు పొందినది)
బ్రాంచిఆఫీస్ : రిలయన్స్ డిజిటల్ పైన, 2వ ఫ్లోర్, సుభాష్‌రోడ్డు, క్లాక్‌టవర్ దగ్గర, అనంతపురం. -వలీసాబ్ రోడ్, అరబిక్ రెస్టారెంట్ ఎదురు, కదిరి. -లక్ష్మీబజార్, అనంతపురం మెయిన్‌రోడ్డు, ఏపిజిబి బ్యాంక్ దగ్గర,రాయదుర్గం. - ఫస్ట్‌ఫ్లోర్, వాల్మీకి సర్కిల్, కళ్యాణదుర్గం. -చలపతి ఎన్‌క్లేవ్, ఫస్ట్‌ఫ్లోర్, పరిగిల్ బస్టాప్ దగ్గర, హిందుపూర్. - ఫస్ట్‌ఫ్లోర్, ఆర్టీసీ బస్టాండ్ దగ్గర,గుంతకల్.ఫోన్ : -డోర్ నెం.22-503, సబ్ జైల్ ఎదురు, యాదవ స్ట్రీట్ మెయిన్ రోడ్డు, ధర్మవరం. -డోర్.నెం.15/391, ఫస్ట్ ఫ్లోర్, అశోక్ పిల్లర్ దగ్గర, తాడిపత్రి.

బంగారు వేలం ప్రకటన

ఈ ప్రకటన ద్వారా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ది. 25-05-2024 ఉ॥ 10-00 గం॥లకు మా బ్రాంచి ఆఫీసు నందు 1834.04 గ్రాముల వస్తువులు కుదవపెట్టిన పాత బంగారం నగలు #10-314, 2 nd Floor, Subhash Road, Near Clock Tower, Anantapuram, PIN -515001, నందు వేలం వేయబడుతున్నాయి. వేలం వేయబడుతున్న నగలు వినియోగదారులు సమయం దాటిపోయిన విడిపించుకోకుండా వదిలిపెట్టిన నగలు అప్పులు తీసుకున్న వారందరికీ మా వేలం నోటీసులు రిజిష్టర్ పోస్టుద్వారా పంపించడం జరిగింది. వేలంలో పాల్గొనదలచిన వారు తమ అడ్రస్ ప్రూఫ్ మరియు ఐడి ప్రూఫ్ వెంటే తీసుకొని రావాలి. సెక్యూరిటీ డిపాజిట్ మరియు టోకెన్ ఇవ్వడం అనేది కంపెనీ నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. మరిన్ని వివరాలు మరియు నియమ నిబంధనల కొరకు దయచేసి విజయవాడలో మా హెడ్డాఫీసులో సంప్రదించండి.

ఆథరైజ్డ్ ఆఫీస్
KANAKADURGA FINANCE LIMITED
#10-314, 2nd Floor, Subhash Road, Near Clock Tower, Anantapuram , PIN - 515001,
AUTHORISED PERSON ZONAL MANAGER,
CHANDRASEKHAR REDDY PH:99666-44110

వైసిపి నుంచి టీడీపీలో చేరికలు

ప్రజాశక్తి - పుట్టపర్తి క్రైం

రాష్ట్ర అభివృద్ధి టిడిపితోనే సాధ్యమని వైసిపి నాయకులు అన్నారు. వైసీపీ నాయకుడు ఎనుముల గోవర్ధన్ రెడ్డి దంపతులు, అలాగే ఎనుముల గంగిరెడ్డి ఆయన అనుసరులు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో టిడిపిలో చేరారు. పార్టీలో చేరిన వారికి పల్లె పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం పల్లె మాట్లాడుతూ ఈనెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికలలో పుట్టపర్తి నియోజకవర్గం కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి పల్లె సింధూర రెడ్డిని, అలాగే హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి బి కే పార్థసారథిని సైకిల్ గుర్తుపై ఓటు వేసి వేయించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల పరిశీలకులు డీఎన్ మూర్తి, టిడిపి జిల్లా కార్యదర్శి సామ కోటి ఆదినారాయణ జనసేన నాయకులు పత్తి చంద్రశేఖర్, టిడిపి పట్టణ కన్వీనర్ రామాంజనేయులు, దయ్యాల ఉమాపతి యాదవ్, సుధాకర్, వడ్డే తిరుపాల్, గంగాధర్ పాల్గొన్నారు.

5న వైసీపీ బీసీ సమ్మేళనం

ప్రజాశక్తి - కదిరి అర్బన్

పట్టణంలోని దత్త గార్డెన్‌లో ఈనెల 5న వైసీపీ బీసీ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు బీసీ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బత్తల వెంకటరమణ, వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ బత్తల హరిప్రసాద్ తెలిపారు. ఈ మేరకు వారు శుక్రవారం వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీసీ ఆత్మీయ సమ్మేళన సమావేశానికి ముఖ్యఅతిథిగా బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు కృష్ణయ్య, వైసీపీ ఎంపీ అభ్యర్థి శాంతమ్మ, ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్ హాజరవుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ పరిధిలోని వైసీపీ కుటుంబ సభ్యులు బీసీ సంఘ సభ్యులు హాజరుకావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసీ బత్తల ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

పుట్టపర్తి మండల పరిధిలోని ప్రశాంతి గ్రామ్‌లో వైద్యాధికారులు శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. వడదెబ్బ, పరిసరాల పరిశుభ్రతపై వైద్యాధికారి డాక్టర్ జ్యోత్స్న ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సామజిక ఆరోగ్య అధికారి నగేష్, సబ్ యూనిట్ అధికారి రమణయ్య, సూపర్ వైజర్ వెంకటరమణ , ఆరోగ్య కార్యకర్త అమృత, అంగనవాడి టీచర్ నర్మదాదేవి, ఆశా కార్యకర్త అనిత దేవి తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజి తరువాయి

అదే కష్టం..!

బ్యాంకుల వద్దకు రావాల్సి వస్తోంది. అక్కడ పింఛను సొమ్ము తీసుకోకపోవడం వీలుకాకపోవడంతో వృద్ధులు తీవ్ర ఆవేదనకు లోనవుతున్నారు.

నార్పల : పింఛను డబ్బులు తీసుకునేందుకు నార్పల మండల కేంద్రంలోని స్టేట్ బ్యాంక్ వద్దకు పెద్ద ఎత్తున వృద్ధులు, మహిళలు శుక్రవారం వచ్చారు. ఎండలు ఎక్కువగా ఉండడంతో స్టేట్ బ్యాంకు బయటనే వద్దులు, మహిళలు వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. బ్యాంకు ఖాతాలో డబ్బులు పడిందో లేదో తెలుసుకునేందుకు కూడా సరైన అవగాహన లేని వృద్ధులు అక్కడ కన్పించిన ప్రతి ఒక్కరినీ సాయం కోరుతున్నారు. బ్యాంకు అధికారులు స్పందించి పింఛన్ సొమ్ము వృద్ధులకు త్వరితగతిని అందించే ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

రాష్ట్రానికి అడుగడుగునా బిజెపి ద్రోహం

పెరిగాయన్నారు. ఇంకోవైపు ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం, లౌకికతత్వం లాంటి విధానాలకు తూట్లు పొడుస్తూ దేశంలో మత విద్వేషాలు రెచ్చగొడుతోందని విమర్శించారు. ప్రజల మధ్య చీలికలు తీసుకువచ్చి రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూస్తోందన్నారు. ప్రభుత్వ వ్యవస్థలన్నింటినీ నాశనం చేసిందన్నారు. రాష్ట్రానికి ఇంత అన్యాయం చేసిన బిజెపితో టిడిపి, జనసేన జతకట్టడం విచారకరం అన్నారు. ఇక బిజెపితో దొంగ చాటు స్నేహం చేస్తున్న వైసిపి కూడా ప్రమాదకరం అన్నారు. ఇలాంటి పార్టీలకు వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్పి వామపక్షాలు, ఇండియా వేదిక తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం నాయకులు బడా సుబ్బిరెడ్డి, జిఎల్.నరసింహులు, ముస్తాక్, బాబ్‌జాన్, నారాయణ పాల్గొన్నారు.

ఎన్నికలపై నిరంతర పర్యవేక్షణ

వాహనాల లైవ్ స్ట్రీమింగ్, జిపిఎఫ్ ద్వారా వెహికల్ మూవ్‌మెంట్ ట్రాకింగ్‌ను నిరంతరం కొనసాగించాలన్నారు. రాత్రి సమయంలో లైవ్ స్ట్రీమింగ్‌నూ మెరుగ్గా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, నోడల్ అధికారి ఉమామహేశ్వరమ్మ, డీఎస్పీ శ్రీనివాసులు పాల్గొన్నారు.

హామీలిచ్చి.. అమలు మరచి..!

శనివారం నాడు వైఎస్.జగన్మోహన్‌రెడ్డి హిందూపురానికి వస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో 2019 ఎన్నికల హామీల సంగతేంటి అంటూ పురం ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

హిందూపురం నియోజకవర్గనికి రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపు ఉంది. టిడిపి అధినేత నందమూరి తారకరామారావు హిందూపురం నుంచి పోటీ చేసి ముఖ్యమంత్రి అయ్యారు. మరో ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్ రెడ్డి ఆసియాలోనే అతిపెద్ద తాగునీటి పథకంగా గుర్తింపు పొందిన నీటి పథకాన్ని హిందూపురంలో ప్రారంభించారు. గత ఐదు సంవత్సరాల వైసిపి పాలనలో హిందూపురం నియోజకవర్గానికి ఒక్క పైసా సైతం ప్రత్యేకంగా నిధులు కేటాయించిన దాఖలాలు లేవనే విమర్శ ప్రజల నుంచి వ్యక్తం అవుతోంది. జిల్లా కేంద్రంగా హిందూపురం అవుతుందని ఆశించిన ఇక్కడి ప్రజలకు నిరాశే మిగిలింది. అనంతపురం ఉమ్మడి జిల్లాగా ఉన్న సమయంలో కొన్ని జిల్లా స్థాయి కార్యాలయాలు హిందూపురంలో ఉండేవి. వాటినీ ఇటీవల కొత్త జిల్లా కేంద్రానికి తరలించారు. హిందూపురం సమీపంలోని మలుగూరు వద్ద మెడికల్ కళాశాలను ఏర్పాటు చేసేందుకు అవసరమైన భూములను మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అధికారులు పరిశీలించి అంగీకారం తెలిపారు. ఈ మెడికల్ కళాశాల కూడా పక్క నియోజకవర్గానికి వెళ్లిపోయింది. వాణిజ్య కేంద్రమైన హిందూపురంలో పెద్ద ఎత్తున పరిశ్రమలు ఏర్పాటు చేసి ఈ ప్రాంత నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చారు. గడిచిన ఐదేళ్లలో ఒక్క కొత్త పరిశ్రమ కూడా హిందూపురంలో ప్రారంభం అవలేదు. ఉన్న పరిశ్రమలు కూడా కొన్ని మూతపడ్డాయి. లేపాక్షి నాలెడ్జ్ హబ్ పేరిట నియోజకవర్గంలోని చిలమత్తూరు వద్ద సేకరించిన భూములకు ఇప్పటి వరకు పరిహారం చెల్లించిన దాఖలాలు లేవు. నిరుపేదలకు ఒక సెంట్ స్థలంలో ఆధునికంగా ఇంటి నిర్మాణం చేయించి నేరుగా లబ్ధిదారులకు అందిస్తామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం పట్టణ సమీపంలోని కొటిపి వద్ద భూములను సేకరించింది. ఇందులో ఇంటి నిర్మాణం చేపట్టగా కనీసం ఒక్క ఇంటిని కూడా పూర్తి చేసి లబ్ధిదారునికి ఇవ్వలేదు. టిడిపి ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో ఎమ్మెల్యే నందమూరి బాలకష్ణ హిందూపురం పట్టణ అభివద్ధి కోసం రూ.66 కోట్ల నిధులను ప్రత్యేకంగా మంజూరు చేయించారు. ఆయా పనులకు భూమి పూజ చేసి ప్రారంభించారు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన జగన్ మోహన్ రెడ్డి గత ప్రభుత్వంలో మంజూరు చేసి 25 శాతం పనులు పూర్తి కాలేదన్న నెపంతో మంజూరైన పనులను రద్దు చేశారు. ఇక తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ప్రపంచ ప్రసిద్ధిగాంచిన లేపాక్షిలో నంది ఉత్సవాల పేరిట ప్రత్యేక కార్యక్రమాన్ని రెండు, మూడు రోజులపాటు ప్రతి ఏడాదీ నిర్వహించేవారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత లేపాక్షి నంది ఉత్సవాల ఊసే లేదు. హిందూపురం పట్టణంలో ప్రధాన రహదారిగా ఉన్న రైల్వే రోడ్డు విస్తరణకు నామమాత్రంగా చర్యలు తీసుకుని ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వం చేతులెత్తేసింది. రైల్వే రోడ్డు విస్తరణ కోసం భూములు ఇచ్చిన యజమానులకు బాండ్లను అందజేసి అరచేతిలో వైకుంఠం చూపించారు. ప్రస్తుతం ఆ రహదారి అర్ధాంతరంగా ఆగిపోయి పట్టణానికి దిష్టిబొమ్మలా తయారయ్యింది. హిందూపురం నియోజకవర్గం సెలక్షన్ గ్రేడ్ మున్సిపాలిటీగా గుర్తింపు పొందినా పట్టణ అభివద్ధికి ఈ ఐదేళ్ల కాలంలో సాధారణంగా వచ్చే నిధులు తప్ప ప్రత్యేకంగా ఒక పైసా కూడా రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయనట్లు తెలుస్తోంది. ఇలా చాలా వరకు హామీలు ఈ ఐదేళ్ల కాలంలో అమలుకు నోచుకోలేదు. ఇలాంటి పరిస్థితుల్లో శనివారం నాడు హిందూపురంలో చేపట్టిన ఎన్నికల ప్రచారంలో జగన్మోహన్‌రెడ్డి పాత హామీలపై ఏమి మాట్లాడుతారు..? కొత్తగా ఏ హామీలు ప్రకటిస్తారన్న దానిపై పురం ప్రజల్లో జోరుగా చర్చ నడుస్తోంది.



ప్రజాశక్తి
www.prajasakti.com
అనంతపురం
శనివారం 4 మే 2024

మతం చిచ్చు పెడుతున్న బిజెపి

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

ప్రజాశక్తి-అనంతపురం

దేశం, రాష్ట్రంలో మతం చిచ్చు పెడుతూ ప్రజల మధ్య చీలక తెస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని, దానికి వంతపాడుతున్న పార్టీలను గద్దె దించేలా ప్రజలు వచ్చే ఎన్నికల్లో ఓటుతో సమాధానం ఇవ్వాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ పిలుపునిచ్చారు. ఇండియా వేదిక అనంతపురం అర్బన్ సిపిఐ అభ్యర్థి జాఫర్, పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి మల్లికార్జునను గెలిపించాలని కోరుతూ శుక్రవారం నాడు నగరంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అభ్యర్థులతో పాటు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వి.రాంభూపాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ నరేంద్ర మోడీ పది సంవత్సరాల కాలంలో ప్రజలు, రైతులు, కార్మికుల సమస్యలను ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. కార్పొరేట్ పాలన కొనసాగించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ ఎన్నికల సమయంలో మత విద్వేషాలు రెచ్చగొట్టి లబ్ధి పొందాలని చూస్తున్నారని విమర్శించారు. ముస్లింలకు ఇస్తున్న నాలుగు శాతం రిజర్వేషన్ రద్దు చేస్తామని బహిరంగంగా బిజెపి నేతలు చెబుతున్నారంటే పరిస్థితి ఏమిటో అర్థం చేసుకోవాలన్నారు. రాష్ట్రంలో బిజెపితో కూటమిగా ఏర్పడి టిడిపి, జనసేన ప్రజలను మోసం చేశాయన్నారు. వైసిపి కూడా బిజెపికి తోత్తుగా వ్యవహరిస్తోందన్నారు. ఈ పార్టీల అన్నింటికీ బుద్ధి చెప్పి వచ్చే ఎన్నికల్లో ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ ర్యాలీలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జగదీష్, జిల్లా సహాయ కార్యదర్శి పి నారాయణస్వామి, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పి.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వి.రాంభూపాల్

సత్యకుమార్ బీసీ అని నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటా

వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి

ప్రజాశక్తి - ముదిగుబ్బ

ధర్మవరం నియోజకవర్గ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి సత్యకుమార్ బీసీ అని నిరూపిస్తే తాను రాజకీయాల నుంచి తప్పుకుంటానని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సవాల్ విసిరారు. ఈ మేరకు ఆయన మండల కేంద్రంలో నిర్వహించిన ఎన్నికల ప్రచార ర్యాలీ, బహిరంగ సభలో పాల్గొన్నారు. పేద జనం బాగుండాలంటే జగన్ తోనే సాధ్యమని అన్నారు. వైసిపి ప్రభుత్వంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించామన్నారు. ఈసందర్భంగా ముస్లిం కార్యకర్త చాంద్‌బాషా వెంకటరామిరెడ్డికి శాలువా కప్పి తలకు టోపీ పెట్టి సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైసిపి ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మ, మండల నాయకులు ఇందుకూరు నారాయణరెడ్డి, సివి. నారాయణరెడ్డి, జడ్పిటిసి తిరుమల సేవేనాయక్, గడ్డం వెంకటేశ్వర్ రెడ్డి, సర్పంచి లక్ష్మీదేవి, ఉప సర్పంచ్ లోకేశ్వర్ రెడ్డి, భాస్కర్, అజార్, శ్రావణ్‌తో పాటు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పతి గెలుపునకు సతి ప్రచారం

ప్రజాశక్తి-హిందూపురం

టిడిపి హిందూపురం ఎమ్మెల్యే అభ్యర్థి నందమూరి బాలకృష్ణ గెలుపునకు ఆయన భార్య వసుంధర ముమ్మర ప్రచారం చేస్తున్నారు. శుక్రవారం పట్టణంలోని టీచర్స్ కాలోని, సడ్లపల్లి తదితర ప్రాంతాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వసుంధర మాట్లాడుతూ టిడిపి ఆవిర్భావం నుంచి ఈ ప్రాంత ప్రజలు టిడిపిని ఆదరిస్తున్నారన్నారు. ప్రజాసేవ చేయడానికి స్థానికుడే అవసరం కాదని సమస్యలను తీర్చగల వ్యక్తి కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు రమేష్ కుమార్, నాయకులు పాల్గొన్నారు.



పట్టణంలో ప్రచారం నిర్వహిస్తున్న వసుంధర దేవి

వైసిపి పాలనలో అభివృద్ధి శూన్యం : టిడిపి



ఓటు అభ్యర్థిస్తున్న పల్లె సింధూర



పార్టీలోకి చేరిన వారితో పల్లె రఘునాథరెడ్డి

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

ఐదు సంవత్సరాల వైసిపి పాలనలో పుట్టపర్తి నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యమణి పుట్టపర్తి ఎమ్మెల్యే అభ్యర్థి పల్లె సింధూర విమర్శించారు. మండల పరిధిలోని పెడపల్లి, సుబ్బరాయనపల్లి, పెడపల్లి పెద్ద తండా, చిన్న తండా గ్రామాల్లో ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఆమెకు పెడపల్లి పంచాయతీ ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ పుట్టపర్తి లో అరాచక పాలన సాగుతోందన్నారు. భగవాన్ సత్య సాయి బాబా ఆశీస్సులతో తాగునీటిని అందజేస్తుంటే ఆ నీటిని సైతం వైసీపీ నాయకులు తమ తోటలకు మళ్లించుకుని ప్రజలకు నీరు లేకుండా చేస్తున్నారని ఆరోపించారు. పుట్టపర్తి గడ్డపై టిడిపి జెండా ఎగరవేయడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పెడపల్లి తెలుగుదేశం నాయకులు, శ్రీరామ్ నాయక్, శివప్ప, కుళ్లాయప్ప, వెంకట్ రాముడు, గడ్డం కృష్ణ నాయక్, కొట్లపల్లి కంసల నారాయణస్వామి, మాజీ సర్పంచు రామ సుబ్బారెడ్డి, నాగిరెడ్డి, నేతమప్ప, రామాంజి తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కొత్తచెరువు రూరల్ : ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న వైసిపికి ఈనెల 13వ తేదీ జరిగే సార్వత్రిక ఎన్నికల్లో చరమగీతం పాడాలని మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి తనయుడు పల్లె వెంకటకృష్ణ కిషోర్ కోరారు. ఈమేరకు ఆయన శుక్రవారం మండల పరిధిలోని నారేపల్లి గ్రామంలో టిడిపి నాయకులు కార్యకర్తలతో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు టిడిపి అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీ లతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందన్నారు. బీసీ మైనార్టీలకు 50 ఏళ్లకే పింఛన్ అందజేస్తామన్నారు. అనంతరం వెంకటకృష్ణకిషోర్ సమక్షంలో వైసీపీ నుండి టిడిపిలోకి 15 కుటుంబాలు చేరాయి. దేమాసి, పెద్దన్న, రామంజి, చంద్ర, నాగులప్ప, నాగేంద్ర, కేసప్పతో పాటు పార్టీలోకి చేరిన వారికి టిడిపి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి ఎస్ శ్రీనివాసులు, తలమర్ల సర్పంచి భర్త కమ్మన్న, బైరాపురం సర్పంచ్ రవికుమార్, నాయకులు బాలప్ప, వంశీ కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

ఓబుళదేవరచెరువు : మండల పరిధిలోని కొండకమార్ల పంచాయతీలోని నాయన కోటలో శుక్రవారం టిడిపి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా నాయనకోట తండాలో వైసీపీ నుంచి 60 కుటుంబాలు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సమక్షంలో టీడీపీలో చేరాయి. టిడిపి తోనే అభివృద్ధి సాధ్యం అని భావించి వైసీపీ నుంచి టిడిపిలోకి రావడం అభినందనీయమని ఈసందర్భంగా పల్లె అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధ్యక్షులు అంజినప్ప , ఎన్నికల పరిశీలకులు డిఎన్ మూర్తి, జన సేన పార్టీ ఇన్‌ఛార్జ్ పత్తి చంద్రశేఖర్, లాయర్ రాజశేఖర్, కన్వీనర్ జయ చంద్ర, మాజీ జెడ్పీటీసీ పిట్టా ఓబుల్ రెడ్డి,యువ నాయకుడు ఎద్దుల ప్రమోద్ రెడ్డి , అక్కులప్ప నాయక్ , వెంకటేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

బుక్కపట్నం :ఒక్క అవకాశంతో రాష్ట్రాన్ని సర్వ నాశనం చేసిన ఘనుడు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని అని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి పల్లె సింధూర రెడ్డి విమర్శించారు. శుక్రవారం మండల పరిధిలోని బుచ్చయ్య గారి పల్లి, జానకంపల్లి గ్రామాలలో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒక్క అవకాశం అని గద్దెనెక్కిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని విమర్శించారు. రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్రప్రదేశ్‌గా మార్చారని అన్నారు. మరో నెల రోజుల్లో రాష్ట్రానికి మంచి రోజులు రానున్నాయని, కూటమి ప్రభుత్వంతో రాష్ట్రానికి మహర్దశ పట్టనుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ మలిరెడ్డి, నాయకులు పెద్దరాజు సుబ్రహ్మణ్యం, భాస్కర్ రెడ్డి, సామకోటి ఆదినారాయణ, సుబ్బారెడ్డి, రామసుబ్బారెడ్డి, మాజీ సర్పంచి సాకే యశోద, లావణ్య గౌడ్, చిన్నకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పుట్టపర్తి అర్బన్ : వైసిపి అరాచక పాలనకు ప్రజలు ఓటుతోనే బుద్ధి చెప్పాలని టిడిపి ఎమ్మెలే అభ్యర్థి పల్లె సింధూర రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని ప్రశాంతి గ్రామ్ లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె ఇంటింటికి వెళ్లి 13న జరిగే ఎన్నికలలో సైకిల్ గుర్తు పై ఓటు వేసి వేయించి గెలిపించాలని కోరారు. ఈ ఐదేళ్ల పాలనలో పుట్టపర్తిని ఏం అభివృద్ధి చేశారని ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డిని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గజ్జల వెంకటరాముడు, బేకరీ నాయుడు, తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి అంబులెన్స్ రమేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

పుట్టపర్తి క్రైమ్ : పుట్టపర్తి టిడిపి యువ నాయకులు రామ్ లక్ష్మణులు మున్సిపాలిటీలో టిడిపి అభ్యర్థికి మద్దతుగా ఎన్నికల ప్రచారాన్ని శుక్రవారం నిర్వహించారు. మున్సిపాలిటీ పరిధిలోని ఎనుములపల్లి, బ్రాహ్మణపల్లి, బ్రాహ్మణపల్లి తండా, బీడుపల్లి, ప్రశాంతి గ్రామ్ తదితర గ్రామాలలో వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామ్ లక్ష్మణులతో పాటు, బీడుపల్లి వార్డ్ కౌన్సిలర్ జయప్ప, మాజీ జడ్పిటిసి గంగాధర్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

ప్రజాశక్తి - ధర్మవరం టౌన్

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీకే సాధ్యమవుతుందని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రంగన అశ్వర్థ నారాయణ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలోని ఇందిరా నగర్, పి ఆర్ టి, గాంధీ నగర్, ఎస్సీ కాలనీ, మాధవ్ నగర్, శివానగర్, కేశవ్ నగర్‌లో ఆయన శుక్రవారం ఎన్నికల ప్రచారాన్ని కొనసాగించారు. ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. కర్నాటక, తెలంగాణ రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి పనుల గురించి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ కూడా అభివృద్ధి బాటలో నడవాలంటే కాంగ్రెస్ పార్టీని ఓటర్లు ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మధు, జేవి రమణ, వెంకటస్వామి, రవికుమార్ వెంకటనారాయణ, సిపిఎం నాయకులు జంగాలపల్లి పెద్దన్న, ఎస్‌హెచ్ భాష, మారుతి, నాగార్జున, కాంగ్రెస్ పార్టీ నాయకులు తాహీర్, నారాయణస్వామి, మునఫ్, జాఫర్, కరీం, సాయి, శంకర్, రాజు, మన్సూర్ , సిపిఎం, సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

కదిరి టౌన్ : ఇండియా వేదికతోనే అభివృద్ధి సాధ్యమని వామపక్షపార్టీల నాయకులు అన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి షానవాజ్‌కు మద్దతుగా వామపక్ష పార్టీల నాయకులు శుక్రవారం కదిరి పట్టణంలోని 27,28,33 వార్డులలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు .ఈ మేరకు ఇంటింటికి తిరుగుతూ హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సుబ్బిరెడ్డి, జిఎల్ నరసింహులు, జగన్మోహన్, రామ్మోహన్, నారాయణ, బాబ్ జాన్, ఫాజిల్, సిపిఐ నాయకులు లియా ఖత్, వెంకటరమణ, అప్సర్, బాబ్జాన్ తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారంలో ఇండియా వేదిక నాయకులు

ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం

జిల్లా ఎన్నికల అధికారి అరుణ్ బాబు

ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్

ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు జిల్లా ఎన్నికల యంత్రాంగం జిల్లాలో ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా ఎన్నికల నిర్వహణకు సన్నద్ధంగా ఉన్నామని జిల్లా ఎన్నికల అధికారి అరుణ్ బాబు తెలిపారు. శుక్రవారం భారత ఎన్నికల కమిషన్ సీనియర్ డిప్యూటీ కమిషనర్ నితీష్ వ్యాస్ జిల్లా ఎన్నికల అధికారులతో న్యూఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో ఎన్నికలపై సమీక్షించారు. నాలుగవ దశలో ఎన్నికలు జరుగుతున్న రాష్ట్రాల జిల్లా ఎన్నికల అధికారులు నోడల్ అధికారులు వ్యయ పరిశీలకులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ కార్యక్రమంలో వ్యయ పరిశీలకులు అన్బుకుమార్, దీపక్ రామచంద్ర తివారి, పోలీస్ పరిశీలకులు అమిత్ కుమార్, వినాయక్, ఎస్పీ మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ రీపోలింగ్‌కు తావు లేకుండా పారదర్శకంగా ఎన్నికల నిర్వహణే లక్ష్యంగా అందరూ కృషి చేయాలని కోరారు.కట్టుదిట్టంగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసుకొని ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహించాలని సూచించారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు పర్యవేక్షణ ఉండాలన్నారు. రాజకీయ పార్టీల అభ్యర్థులతో సమావేశం నిర్వహించి ఓటర్లకు స్లిప్పులను బిఎల్‌ఓల ద్వారా సంబంధిత ఓటర్లకు పంపిణీ చేయాలన్నారు. ఎస్పీ మాధవరెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీ నియోజకవర్గాలు సమస్యాత్మక గ్రామాలను గుర్తించి తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్సులో కలెక్టర్, తదితరులు

వైసిపి ఎన్నికల ప్రచారం



ఎన్నికల ప్రచారంలో మక్బూల్



ఎన్నికల ప్రచారంలో కేతిరెడ్డి

ప్రజాశక్తి - గాండ్లపెంట

వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థికి మద్దతుగా శుక్రవారం మండల పరిధిలోని తుమ్మల బయలు గొడ్డు వెలగల పెద్దతండా తదితర గ్రామాలలో ఆపార్టీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బుల్, మాజీ ఎమ్మెల్యే అత్తర్ చాంద్‌బాషా మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. రాష్ట్ర అభివృద్ధి వైసిపి ప్రభుత్వంతోనే సాధ్యమని ఇంటింటికి వెళ్లి ఓటర్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జగన్మోహన్, వైస్ ఎంపీపీ గంగోజమ్మ, జెఎసిఎస్ కన్వీనర్ పోరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ జి రవీంద్రారెడ్డి, సర్పంచులు రవీంద్ర నాయక్, ఆంజనేయులు, అంజి, పామిడి మహమ్మద్ ఇక్బాల్, ఎం నరసింహులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరం టౌన్ : పట్టణంలోని 1,2,3,4,5 వార్డుల్లో ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఫ్యాను గుర్తుకు ఓట్లు వేయాలని ఓటర్లను ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి అభ్యర్థించారు. ఐదు వార్డుల్లో ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే కేతిరెడ్డి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ వేముల జయరామిరెడ్డి, చేనేత నాయకులు కాచర్ల అంజి, గడ్డం శ్రీనివాసులు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు పాల్గొన్నారు.

కదిరి అర్బన్ : ఐదేళ్ళ సంక్షేమ పాలన చూసిన ప్రజలు జగనన్నను మరోసారి ఆశీర్వదించాలని కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బూల్ ఓటర్లకు సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని నియోజకవర్గంలోని పలు మండలాలలో ఎన్నికల ప్రచారం చేశారు. గొడ్డువెలగల, తుమ్మలబైలు, పెద్దతండా,కటారుపల్లి, తూపల్లి, జీన్లకుంట, గాండ్లపెంట పంచాయతీలలో స్థానిక నాయకుల ఆధ్వర్యంలో గడపగడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో హిందూపురం పార్లమెంట్ ఎన్నికల పరిశీలకులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్రభాస్కర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా, మాజీ టెంపుల్ ఛైర్మన్ గోపాలకష్ణ, మండల ఎన్నికల ఇంచార్జ్ శ్రీకాంత్ రెడ్డి, ఎంపీపీ తాతం జగన్, జడ్పిటిసి భాస్కర్ రెడ్డి, కన్వీనర్ గజ్జల రవీంద్రారెడ్డి, జెసిఎస్ కన్వీనర్ చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారంలో కందికుంట వెంకటప్రసాద్

ప్రజా సమస్యలు పట్టించుకోని వైసిపి : కందికుంట

ప్రజాశక్తి - కదిరి టౌన్

కూటమి అధికారంలోకి రాగానే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చే బాధ్యత తనదే అని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం కదిరి పట్టణంలోని నిజాంవలి కాలనీ 13,14,15 వార్డులలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి పవన్ కుమార్ రెడ్డి, కౌన్సిలర్లు మహబూబ్ బాషా, సావిత్రమ్మ, పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, టీడీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కదిరి అర్బన్ : కదిరి పట్టణానికి చెందిన ముస్లిం మైనారిటీకి చెందిన వైసీపీ నాయకులు టిడిపిలో చేరారు. కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ సమక్షంలో వారు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, బాషా, ముజాహిద్ జావిద్ అఫాన్ యాజ్దన్, సనఉల్లాహ్, అజ్జు, ఫైజాన్, అజహర్, సుహైల్, దాదు, మహమ్మద్, ఆఫ్రోజ్, అనిల్, బాలు తదితరులు పాల్గొన్నారు.

'అసైన్డ్‌భూములనూ వదలని కేతిరెడ్డి'

ప్రజాశక్తి - ధర్మవరం టౌన్

వైసిపి ధర్మవరం ఎమ్మెల్యే అభ్యర్థి కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి దళితుల అసైన్డుభూములను కూడా వదలలేదని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి సత్యకుమార్ యాదవ్ విమర్శించారు. శుక్రవారం పట్టణంలోని సీఎస్బీ కళ్యాణమండపంలో నిర్వహించిన దళితుల సమ్మేళన కార్యక్రమానికి సత్యకుమార్ యాదవ్ హాజరై మాట్లాడారు. ఈ ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రంలో దళితులపైనే హత్యలు, దౌర్జన్యాలు, దాడులు ఎక్కువగా జరిగాయన్నారు. వైసీపీ ఎమ్మెల్సీ ఓ దళిత డ్రైవర్‌ను హత్యచేసి డోర్ డెలివరీ చేశారని ఇలాంటి ఘటన దేశంలో ఎక్కడ జరగలేదని అన్నారు. అలాంటి ఎమ్మెల్సీని ఈ సైకో జగన్ పక్కన పెట్టుకుని తిరుగుతున్నారంటే ఆయనకు దళితులపై ప్రేమ ఎంత ఉందో అర్థం అవుతుందన్నారు. ధర్మవరంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి దళితులకు చెందిన అసైన్డు భూములకు ఏదోవిధంగా మెలికి పెట్టి తక్కువధరలకు లాక్కొని గుర్రాల కోటలు కట్టుకుని విలాసవంతమైన జీవితం గడుపుతున్నారని ఆరోపించారు. ఈఎమ్మెల్యేకు తగిన బుద్ధి చెప్పే సమయం వచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు

టిడిపిలోకి వెంకటేష్ రెడ్డి

ప్రజాశక్తి- హిందూపురం

జిల్లా రెడ్డి సంఘం అద్యక్షులు వెంకటేష్ రెడ్డి శుక్రవారం నందమూరి వసుంధర సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈసందర్భంగా వసుంధర వెంకటేష్ రెడ్డికి పార్టీ కండు వేసి టిడిపిలోకి ఆహ్వానించారు. వెంకటేష్ రెడ్డి వైసిపిలో క్రియ శిలకంగా పని చేస్తున్నారని చెప్పారు. దీంతో పాటు రెడ్డి సంఘం జిల్లా అద్యక్షులుగా ఉన్నారు. పార్టీలో చేరిన అనంతరం వెంకటేష్ రెడ్డి మాట్లాడుతు సొంత పార్టీ నేతలే తనకు మోసం చేయడంతో సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి రెబల్ గా బరిలో దిగాలని నామినేషన్ వేశానన్నారు. నామినేషన్ ను సైతం అధికారులు అధికార పార్టీ నేతల మాటలు విని తిరస్కరణకు గురి చేశారన్నారు. ఇలా సొంత పార్టీ వారే తనకు మోసం చేశారన్నారు. దీంతో పాటు హిందూపురానికి జిల్లా కేంద్రం, మెడికల్ కళాశాల రాక పోవడానికి వైసిపినే కారణమనిఅన్నారు. బాలయ్య చేస్తున్న అభివృద్ధి, టిడిపి అధికారంలోకి వస్తే కనీసం మెడికల్ కళాశాలను హిందూపురానికి తీసుకొస్తారన్న నమ్మకంతో పార్టీలోకి చేరానన్నారు. ఈ క్షణం నుంచి బాలయ్య గెలుపు కోసం శ్రమిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు రమేష్ కుమార్, మైనార్టీ నాయకులు హిదాయతుల్లా తదితరులు పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న టిడిపి నాయకులు

టిడిపి నాయకుల విస్తృత ప్రచారం

సోమందేపల్లి : పెనుకొండ నగర పంచాయతీ పరిధిలోని తిమ్మాపురం, వెంకటరెడ్డిపల్లి, ఇందిరమ్మ కాలనీలో శుక్రవారం కౌన్సిలర్ గిరి, టిడిపి మైనారిటీ నియోజకవర్గ అధ్యక్షులు రియాజ్ ఆధ్వర్యంలో నాయకులు విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వారు ఇంటింటికీ వెళ్లి సూపర్ సిక్స్ కరపత్రాలను పంపిణీ చేశారు. ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా సవితమ్మను, ఎంగా బికె.పార్థసారథిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గోపాల్, నాయకులు నారాయణస్వామి, శీనప్ప, ప్రభాకర్, వెంకటేష్ పాల్గొన్నారు.

వైసిపి నుంచి టిడిపిలో చేరిక

కదిరి టౌన్ : పట్టణంలోని టిడిపి కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ సమక్షంలో స్థానిక నిజాంవలి కాలనీకి చెందిన ముస్లిం మైనారిటీ నాయకులు వైసిపిని వీడి టిడిపిలో చేరారు. ఆటో అలీ, షబ్బీర్, షబ్బు, మైను, షాబు, దాదు, పృథ్వీ, బాబావలి, మహమ్మద్ అలీ, మహబూబ్ బాషా, బేల్దార్ సుబహాన్, ఫయాజ్, రియాజ్, షరీఫ్, అమీర్, తదితరులకు పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టిడిపి సూపర్‌సిక్స్‌తో ప్రతి ఇంటికీ లబ్ధి

గాండ్లపెంట : టిడిపి ప్రకటించిన సూపర్‌సిక్స్ పథకాలతో ప్రతి ఇంటికి లబ్ధి చేకూరుతుందని మండల కన్వీనర్ సి.కొండయ్య, సింగిల్‌విండో మాజీ అధ్యక్షుడు అప్పిరెడ్డి వెంకటరమణారెడ్డి పేర్కొన్నారు. వారు శుక్రవారం మండలంలోని వేపరాల, తండా, దళితవాడ, తాళ్లకాలువ, చిన్నక్కగారి పల్లి, తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి సూపర్‌సిక్స్ కరపత్రాలను పంపిణీ చేశారు. అలాగే వైసిపి ప్రభుత్వ వైఫల్యాలు, ఇసుక, మద్యం, భూకబ్జాలను ప్రజలకు వివరించారు. రాష్ట్ర బంగారు భవిష్యత్తు కోసం ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి కదిరి ఎమ్మెల్యేగా కందికుంట వెంకటప్రసాద్, హిందూపురం ఎంపిగా బికె. పార్థసారథిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. టిడిపి అధికారం చేపడితే అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూరుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిటిసి జి.సోమశేఖర్‌రెడ్డి, వై.జయరామకృష్ణారెడ్డి, సర్పంచులు సుధాకర్, శివప్పనాయుడు, డి.గంగరాజు, ప్రసాద్, డి.ఆనంద్, పవర్ కేశవరెడ్డి, అక్రమ్‌బాషా, ఎస్‌వి.సికిందర్, నరసింహులు, జనసేన అధ్యక్షురాలు సత్యవతి, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

వైసిపిని చిత్తుగా ఓడించాలి

సోమందేపల్లి : ఎన్నికల్లో చంద్రబాబు నాయకత్వంలో ఏర్పడిన కూటమి(టిడిపి, బిజెపి, జనసేనపార్టీలు) అభ్యర్థులను గెలిపించి వైసిపిని చిత్తుగా ఓడించాలని అఖిల భారత రాష్ట్ర పెన్షనర్ల సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి, ఎపి ఎన్‌జిఒ సంఘం మాజీ అధ్యక్షుడు జి.పూర్ణచంద్రరావు పేర్కొన్నారు. పెనుకొండ పట్టణంలోని టిడిపి కార్యాలయంలో శుక్రవారం ఆయన ఎపి సచివాలయ సంఘం మాజీ అధ్యక్షుడు గురవయ్య, వైద్య ఆరోగ్యశాఖ ఎన్‌జిఒ సంఘం మాజీ అధ్యక్షుడు విజయ్‌చౌదరి, అనంతపురం జిల్లా మాజీ అధ్యక్షుడు టి.నరసయ్యలతో కలిసి కూటమి అభ్యర్థులను గెలిపించాలనే ఉద్దేశంతో ముద్రించిన కరపత్రాలను విడుదల చేశారు. వారు మాట్లాడుతూ పెన్షనర్లను జగన్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు చెల్లించాల్సిన పిఆర్‌సి, డిఎలు, జిపిఎఫ్, మెడికల్ బిల్లులు ఇవ్వకుండా ద్రోహం చేసిందన్నారు. ఆ బకాయిలు రూ. 30 వేల కోట్లు ఉన్నాయన్నారు. సమావేశంలో నాయకులు జయప్ప, సుబ్బారెడ్డి, ప్రభంజన్, వెంకటేశ్వరరావు, శ్రీరాములు, పింఛనుదారుల సంఘం నాయకులు పాల్గొన్నారు.



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న జి.పూర్ణచంద్రరావు, తదితరులు

టిడిపి హయాంలో రూ. 4,500 కోట్లతో అభివృద్ధి

తొగటవీర క్షత్రియుల ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే అభ్యర్థి కాలవ

ప్రజాశక్తి-రాయదుర్గం

చంద్రబాబు హయాంలో ఎమ్మెల్యేగా, మంత్రిగా నియోజకవర్గంలో రూ. 4,500 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. పట్టణంలోని నేసేపేటలో ఉన్న తొగటవీర క్షత్రియ కమ్యూనిటీ హాలులో శుక్రవారం తొగటవీర క్షత్రియుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ మీకు అన్నివేళలా తోడుగా అండగా ఉంటానన్నారు. తనకు మద్దతునిస్తూ తొగటవీర క్షత్రియులు ఏకగ్రీవంగా తీర్మానం చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రాయదుర్గం నలువైపులా రహదారులన్నీ అభివృద్ధి చేశానన్నారు. ఫ్లై ఓవర్లు నిర్మించానని, రాయదుర్గం-అనంతపురం నేషనల్ హైవే మంజూరు చేయించి పనులు పూర్తి చేయించామన్నారు. గత ఐదేళ్లలో ఫ్లై ఓవర్ల మిగిలిన పనులను పూర్తి చేయించలేకపోయారని, బిటిపికి కృష్ణా జలాల తరలింపు పనులు ఆగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉడేగోళం వద్ద నుంచి బళ్లారి రోడ్డు వరకు ఆఫ్ రింగ్ రోడ్డు పనుల కోసం రూ. 62 కోట్లు మంజూరు చేస్తే వైసిపి పాలనలో అతీ గతి లేదని ధ్వజమెత్తారు. 2014 నుంచి 2019 వరకూ చేసిన అభివృద్ధి పనులను చెప్పి తాను ఓటు అడుగుతున్నా అన్నారు. గత ఐదేళ్లలో నిత్యావసర సరుకులు, విద్యుత్ ఛార్జీలు, అన్ని రకాల పన్నుల పెంపుతో సామాన్యులు బతకలేని పరిస్థితి నెలకొందని, పాలన అస్తవ్యస్తంగా మారిందని విమర్శించారు. ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా, అంబికా లక్ష్మీనారాయణ ఎంపీగా భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. తొగటవీర క్షత్రియ సంఘం నాయకులు మద్దిలేటి ప్రభాకర్ మాట్లాడుతూ తొగటవీర క్షత్రియులు కాలవకు మద్దతునిస్తూ ఏకగ్రీవంగా తీర్మానించినట్లు ప్రకటించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత కళ్యాణ మండపం, ఇళ్లు, ఇళ్ల స్థలాల మంజూరు, గార్మెంట్స్, చేనేత పరిశ్రమల అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో తొగటవీర క్షత్రియ సంఘం నాయకులు కృష్ణమూర్తి, హనుమంతు, సత్యనారాయణ, లోకేష్, ఎర్రిస్వామి, సిద్ధప్ప, గోపి, నాగరాజు, శివప్ప, మునిస్వామి, మాజీ కౌన్సిలర్ లావణ్య, పురుషోత్తం పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి కాలవ

ముస్లిములను మోసం చేసిన జగన్

శాసనమండలి మాజీ చైర్మన్ షరీఫ్

ప్రజాశక్తి -సోమందేపల్లి

ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి గత ఐదేళ్లలో ముస్లిం మైనారిటీలను మోసం చేశారని శాసనమండలి మాజీ చైర్మన్ షరీఫ్ పేర్కొన్నారు. పెనుకొండ పట్టణంలోని టిడిపి కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ ఆధ్వర్యంలో ముస్లింల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా షరీఫ్‌తో పాటు జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గౌస్, ముస్లిం, మైనారిటీ నాయకులు హాజరయ్యారు. షరీఫ్, సవితమ్మ మాట్లాడుతూ టిడిపి హయాంలో ముస్లింలకు అన్ని విధాలుగా మేలు జరిగిందన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత ముస్లింలను వేధింపులకు గురి చేసిందని తెలిపారు. చంద్రబాబు పాలనలో ముస్లింలకు ఇచ్చిన పథకాలన్నీ జగన్ నిలిపివేశారన్నారు. ముస్లింలకు న్యాయం జరగాలంటే కూటమి అధికారంలోకి రావాలన్నారు. వైసిపి ప్రభుత్వంలో ముస్లింలకు ఎలాంటి లబ్ధి చేకూరలేదన్నారు. 2019 ఎన్నికల సమయంలో జగన్ ముస్లింలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేదన్నారు. దుల్హన్ పథకం కింద రూ. లక్ష ఇస్తానని చెప్పి అనేక ఆంక్షలు పెట్టి నయా పైసా కూడా ఇవ్వలేదన్నారు. విదేశీ విద్యను ఆపేశారన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే ముస్లింలకు న్యాయం చేస్తామన్నారు. గతంలో కూడా బిజెపితో పలుమార్లు పొత్తు పెట్టుకున్నా ముస్లింలకు ఎప్పుడూ టిడిపి నష్టం చేయలేదని గుర్తు చేశారు. ముస్లింల అభ్యున్నతికి పెద్దపీట వేసింది చంద్రబాబే అన్నారు. కావున ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి టిడిపి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించి చంద్రబాబుకు కానుకగా ఇవ్వాలని కోరారు. సమావేశంలో నాయకులు నారాయణ స్వామి, వెంకటరమణ, కేశవయ్య, శ్రీనివాసులు, బాబుల్‌రెడ్డి, హుజూర్, జావీద్, నిషార్, రియాజ్, దాదు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ముస్లిం మహిళలు పాల్గొన్నారు.



షరీఫ్, గౌస్‌ను సన్మానిస్తున్న ముస్లిం నాయకులు

టిడిపి 'సుపర్‌సిక్స్' పేదలకు వరం

ఎమ్మెల్యే అభ్యర్థి ఎంఎస్ రాజు

ప్రజాశక్తి-మడకశిర

టిడిపి అధినేత చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు పేద ప్రజలకు వరం లాంటివని ఎమ్మెల్యే అభ్యర్థి ఎంఎస్.రాజు పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ఆయన మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్‌మూర్తితో కలిసి మండలంలోని గంగలవాయిపాలెం, వైబి.హళ్లి, కదిరేపల్లి, మెలవాయి, తదితర పంచాయతీల పరిధిలోని గ్రామాల్లో రోడ్‌షో నిర్వహించారు. అభ్యర్థి రాజు మాట్లాడుతూ రాష్ట్ర బంగారు భవిష్యత్తు కోసం టిడిపిని గెలిపించాలని కోరారు. అలాగే వైసిపి ప్రభుత్వ వైఫల్యాలు, అరాచక పాలన గురించి ప్రజలకు వివరించారు. రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో నాశనం చేసిన జగన్ ప్రభుత్వానికి గట్టిగా బుద్ధి చెప్పాలని కోరారు. ఎన్నికల్లో ప్రతి ఓటరూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపిగా బికె.పార్థసారధిని భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. నియోజకవర్గంలో ఎన్నో సమస్యలు తమ దృష్టికి వస్తున్నాయని, అధికారంలోకి రాగానే వాటి పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రచారంలో పాల్గొన్న అభ్యర్థి ఎంఎస్ రాజు, గుండుమల

టిడిపిలో చేరిన చాగలేరు సర్పంచి

చిలమత్తూరు : మండల పరిధిలోని చాగలేరు పంచాయతీలో వైసిపి సీనియర్ నాయకులు పుట్టపర్తి శంకర్ రెడ్డి, సర్పంచి జయలలిత, జనార్ధన్ రెడ్డి శుక్రవారం టిడిపిలో చేరారు. టిడిపి హిందూపురం నియోజక వర్గం ఎమ్మెల్యే అభ్యర్థి బాలక్రిష్ణ సతీమణి వసుంధర దేవి సమక్షంలో వారు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే మరో సారి బాలక్రిష్ణ గెలవాలని రాష్ట్రంలో టిడిపి అదికారంలోకి రావాలని సీనియర్ నాయకులు పుట్టపర్తి శంకర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నాగరాజు యాదవ్, లక్ష్మినారాయణ యాదవ్ లు, రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పింఛనుదారులు, రైతులు బ్యాంకుల వద్ద పడిగాపులు

చిలమత్తూరు : ఓ వైపు పింఛను దారులు, మరో వైపు రైతులు మండుటెండలో బ్యాంకుల వద్ద పడిగాపులు కాస్తున్నారు. బ్యాంకర్లు కనీస సౌకర్యాలు అయిన నీడ, నీటి సౌకర్యం కూడా కల్పించక పోవడం తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఓ వైపు ప్రభుత్వం పింఛను సొమ్మును లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాలకు జమచేయడంతో వృద్ధులు, మహిళలు ఉదయం నుంచే బ్యాంకులు, సిఎస్‌పి పాయింట్‌ల వద్ద బారులు తీరుతున్నారు. దీనికి తోడు బ్యాంకులు రైతుల రుణాల రెన్యూవల్‌కి మే నెల 2వ తేదీనే చివరి గడువు అని చెప్పడంతో రైతులు ఇటు సిండికేట్, స్టేట్ బ్యాంకుల వద్ద క్యూ కడుతున్నారు. మరి కొంత మంది రైతుల 1బీలు లాక్ అవ్వడంతో వాటిని అన్ లాక్ చేయించుకోవడం కోసం తహశీల్దార్ కార్యాలయం వద్ద పడిగాపులు కాస్తున్నారు. ఇటు పింఛనుదారులు, అటు రైతులతో బ్యాంకులు కిక్కిరిసి పోతున్నాయి.

అతుల్ కుమార్ అంజన్ మృతికి నివాళి

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

రైతు సమస్యలపై నిరంతరం పోరాటాలు చేయడంతో పాటు వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తూ రైతుల పక్షాన నిలిచిన కామ్రేడ్ అతుల్‌కుమార్ అంజన్ మృతి సిపిఐకి తీరని లోటని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జెవి.రమణ, ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు జంగాలపల్లి పెద్దన్న పేర్కొన్నారు. ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలో శుక్రవారం అతుల్ కుమార్ అంజన్ మృతి చెందగా పట్టణంలోని సిపిఎం కార్యాలయం సమీపంలో ఆయన చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకుడు ఎస్ఎహెచ్ బాషా, పట్టణ కార్యదర్శి శేషంపల్లి మారుతి, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మధు, చేనేత సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పోలా లక్ష్మీనారాయణ, వెంకటనారాయణ, గౌరవాధ్యక్షుడు వెంకటస్వామి, సిఐటియు నాయకులు ఎల్.ఆదినారాయణ, చెన్నంపల్లి శ్రీనివాసులు పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న లక్ష్మీపార్వతి

హిందూపురంలో అభివృద్ధి శూన్యం

రాష్ట్ర తెలుగు అకాడమీ చైర్‌పర్సన్ లక్ష్మీపార్వతి

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురంలో గత పదేళ్లుగా టిడిపి ఎమ్మెల్యే ఉన్నా ఈ ప్రాంతంలో జరిగిన అభివృద్ధి శూన్యం అని రాష్ట్ర తెలుగు అకాడమీ చైర్‌పర్సన్ లక్ష్మీపార్వతి విమర్శించారు. శుక్రవారం నాడు హిందూపురం పార్లమెంట్ వైసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఎమ్మెల్యే బాలకష్ణకు సినిమాలు తప్ప హిందూపురం అభివృద్ధిపై ధ్యాస లేదన్నారు. హిందూపురం అభివద్ధి జరగాలంటే వచ్చే ఎన్నికల్లో బాలకష్ణను ఓడించాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్టీ రామారావును వెన్నుపోటు పొడిచి ముఖ్యమంత్రి అయ్యారన్నారు. తండ్రిని మోసం చేసిన వ్యక్తికి బాలకష్ణ కుటుంబం మదదతు ఇవ్వడం విచారకరం అన్నారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు అందాయన్నారు.

జగన్‌ని ఇంటికి సాగనంపండి


టిడిపి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు కందికుంట, బికె.పార్థసారధి

ప్రజాశక్తి-తలుపుల

రాష్ట్ర బంగారు భవిష్యత్తు కోసం ఎన్నికల్లో ప్రతి ఓటరూ సైకిల్ గుర్తుకు రెండు బటన్లు నొక్కి జగన్‌ను ఇంటికి సాగనంపాలని టిడిపి కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్, హిందూపు రం ఎంపి అభ్యర్థి బికె.పార్థసారధి ప్రజలను కోరారు. కదిరి నియోజకవర్గ సమగ్రాభివృద్ధే టిడిపి అజెండా అని కందికుంట పేర్కొన్నారు. కూటమి అధికారంలోకి రాగానే రైతాంగానికి పెద్దపీట వేస్తా మని బికె తెలిపారు. వారు శుక్రవారం తలుపులలో ఎన్నికల ప్రచారం చేపట్టగా ప్రజల్లో విశేష స్పందన లభించింది. ప్రధాన వీధులు పసుపు మయమయ్యాయి. తమ భవిష్యత్తు చంద్రబాబుతోనే సాధ్యమని, 'సైకో పోవాలి-సైకిల్ రావాలి' అని యువత పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. తెలుగు తమ్ముళ్లు భారీ బైక్ ర్యాలీ చేపట్టగా కందికుంట, బికె.పార్థసారధి పాల్గొని బైక్ నడిపి పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపా రు. ర్యాలీ బట్రేపల్లి నుంచి తలుపుల వరకూ చేపట్టారు. కందికుంటకు బట్రేపల్లి, తలుపులలో గజమాల వేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం రోడ్ షో నిర్వహించి బహిరంగ సభ ఏర్పాటు చేశారు. సభలో కందికుంట, బికె పార్థసారధి మాట్లాడుతూ జగన్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. మండలానికి కృష్ణా జలాలు తీసుకొస్తామని హామీ ఇచ్చి విస్మరించారని మండిపడ్డారు. తాగు, సాగు నీటికీ తీవ్ర ఇబ్బందులు తప్పడం లేదన్నారు. రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన జగన్‌ను ఇంటికి సాగనంపాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. మద్యపాన నిషేధంపై జగన్ ప్రజలకు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. మద్యం ద్వారా సంపాదించిన డబ్బు సంచులతో వస్తారని జాగ్రత్తగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. తలుపులలో దర్గా భూములను కబ్జా చేశారని ముస్లిం సామాజికవర్గం అర్థం చేసుకోవాలన్నారు. రైతు సంక్షేమాన్ని వైసిపి ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని, జిత్తుల మారి జగన్‌ను ఎన్నికల్లో ఓడించాలని కోరారు. అవకాశం ఇవ్వండి నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దతామని కందికుంట తెలిపారు.



రోడ్‌షోలో మాట్లాడుతున్న కందికుంట, పక్కన బికె.పార్థసారధి



సవితమ్మకు స్వాగతం పలుకుతున్న వేణు, ప్రభుశంకర్

సైకో పాలనకు చరమగీతం పాడుదాం

టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ

ప్రజాశక్తి-గోరంట్ల

రాష్ట్రంలో సైకో జగన్ పాలనకు చరమగీతం పాడుదామని పెనుకొండ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ కోరారు. ఆమె శుక్రవారం మండలంలోని బూదిలి పంచాయతీలోని గంగాదేవిపల్లి, చిన్నారిపల్లి, కాగానపల్లి గ్రామాల్లో రోడ్ షో ద్వారా విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సవితమ్మ మాట్లాడుతూ రాష్ట్రంలో గత ఐదేళ్లలో జగన్ సైకో పాలన చేశారన్నారు. ఈ సైకో పోవటానికి ఓటుతో బుద్ధి చెప్పాలని కోరారు. ఎన్నికల్లో ప్రతి ఓటరూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా, ఎంపిగా బికె.పార్థసారధిని భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. టిడిపి అధికారంలోకి వస్తే రాష్ట్రం అభివృద్ధి చెందడంతో పాటు యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయన్నారు. సవితమ్మ రోడ్‌షోకు గ్రామ గ్రామానా ఘన స్వాగతం లభించింది. కార్యక్రమంలో మండల కన్వీనర్ సోమశేఖర్, నాయకులు ఈడిగ రవికుమార్, నటరాజ్, హరి, రంగప్ప, కుళ్లాయప్ప, రమేష్, యువశేఖర్, గంధం బాలాజీ, రాజారెడ్డి, బాలకృష్ణచౌదరి పాల్గొన్నారు.



ప్రజలను ఓట్లు అభ్యర్థిస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి నరసింహులు

కాంగ్రెస్ అభ్యర్థి నరసింహులు ప్రచారం

ప్రజాశక్తి-గోరంట్ల

మండలంలోని రెడ్డిచెరువుపల్లి పంచాయతీలోని గ్రామాల్లో శుక్రవారం పెనుకొండ కాంగ్రెస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నరసింహులు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఎపికి ప్రత్యేకహోదా, విభజన హామీలతో పాటు రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ, మేనిఫెస్టోలోని పథకాలను అమలు చేస్తామన్నారు. ఆయన వెంట సిపిఎం నాయకులు పెద్దన్న, సిపిఐ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

వైసిపి పాలనలో రాష్ట్రంలో సంక్షోభం


టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం

సిఎం జగన్ పాలనలో రాష్ట్రంలో సంక్షోభం ఏర్పడిందని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు ఆక్రోశం వెళ్లగక్కారు. ఆయన శుక్రవారం శెట్టూరు మండలంలోని కనుకూరు, ముచ్చర్లపల్లి, చౌలూరు, తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక నాయకులతో కలిసి గ్రామాల్లో పురవీధుల గుండా రోడ్ షో నిర్వహిస్తూ ప్రజలకు అభివాదం చేశారు. అభిమానులు, మహిళలు మేళతాళాలతో సురేంద్రబాబుకు ఘన స్వాగతం పలికారు. ఆయన మాట్లాడుతూ వైసిపి పాలనలో ప్రజా సంక్షేమం పూర్తిగా భ్రష్టు పట్టిందని గుర్తు చేశారు. రైతులకు ఐదేళ్లలో ఒక్కసారి కూడా ఇన్పుట్ సబ్సిడీ, పంటల బీమా, సబ్సిడీ రుణాలు ఇచ్చిన దాఖలాలు లేవని ధ్వజమెత్తారు. రైతు భరోసా, నవరత్నాలు, తదితర పథకాల పేరుతో బటన్ నొక్కుతూ లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ చేయకుండా మోసం చేశారని దుయ్యబట్టారు. ఇలాంటి మోసపూరిత పాలనకు చరమగీతం పాడే సమయం ఆసన్నమైందన్నారు. వైసిపి అరాచకాలను ఇంటింటా ఎండగట్టాలని పిలుపునిచ్చారు. ఈ నెల 13వ తేదీ జరిగే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.



కనుకూరులో ప్రజలకు అభివాదం చేస్తున్న అమిలినేని



మసీదు వద్ద ముస్లిములను ఓట్లు అభ్యర్థిస్తున్న కేతిరెడ్డి

ముస్లిములతో కేతిరెడ్డి ఆత్మీయ పలకరింపు

ధర్మవరం టౌన్ : పట్టణంలోని మదీనా మసీదులో శుక్రవారం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఆత్మీయ పలకరింపు పేరుతో ప్రత్యేక కార్యక్రమం చేపట్టారు. కేతిరెడ్డి వారిని ఆత్మీయంగా పలకరించి వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ముస్లిం మత పెద్దలతో కలిసి నమాజ్ చేశారు. మసీదు బయటకు రాగానే ప్రతి ఒక్కరికీ కేతిరెడ్డికి ఈద్ ముబారక్ చెబుతూ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

సిఎం జగన్ రైతు ద్రోహి : 'కాపు'

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం

సిఎం వైఎస్.జగన్మోహన్‌రెడ్డి ముమ్మాటికీ రైతు ద్రోహేనని రాయదుర్గం తాజా మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి ధ్వజమెత్తారు. ఆయన శుక్రవారం కళ్యాణదుర్గం పట్టణంలో టిడిపి (కూటమి) అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబుతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం నాయకులు తలారి సోము, చెక్క కృష్ణమూర్తితో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. టిడిపి హయాంలో తలపెట్టిన బిటిపి ప్రాజెక్టు పనులు వైసిపి పాలనలో ఆగిపోయాయని గుర్తుచేశారు. 2021లో వైఎస్ఆర్ జయంతి రోజున బిటిపి ప్రాజెక్ట్ పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చిన జగన్ మాటలు నీటిమూటలుగా మారాయని విమర్శించారు. వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య త్వరలో ఓటిమిని చవిచూస్తారని జోస్యం చెప్పారు. నిన్నటి దాకా సైకో జగన్ పోవాలి.. సైకిల్ రావాలి.. అని నినదించిన ఉమామహేశ్వర్‌నాయుడు ఆవేదన ఎక్కడ పోయిందని నిలదీశారు. ఆయన కళ్యాణదుర్గం వైసిపి ఇన్‌ఛార్జి పదవి కోసం తహతహలాడుతున్నారని ఎద్దేవా చేశారు. మాయమాటలు, ప్రచారాలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నాడని ఆరోపించారు. అడుగడుగునా రైతులను మోసం చేస్తూ నేడు రైతు ప్రభుత్వం అని చెప్పుకోవడానికి వైసిపికి సిగ్గు లేదా అని నిలదీశారు. వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా అమిలినేని సురేంద్రబాబు, ఎంపీగా అంబికా లక్ష్మీనారాయణను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

స్థలం నాదే.. ఎవరినీ బెదిరించలేదు

వెంకటరెడ్డి

ప్రజాశక్తి- సోమందేపల్లి

మా తండ్రి పేదల ఇళ్ల స్థలాల కోసం ప్రభుత్వానికి భూమి ఇచ్చారని, స్థలం కోసం తానూ ఎవరినీ బెదిరించలేదని పెనుకొండ మండలంలోని అమ్మవారుపల్లి గ్రామానికి చెందిన వెంకటరెడ్డి తెలిపారు. పట్టణంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మా తండ్రి వెంకటరాముడు (బోడెప్ప) 1965లో సర్వే నెంబర్ 786-1లో 4 ఎకరాల భూమిని కొనుగోలు చేశారు. 1979లో పేదల ఇళ్ల స్థలాల కోసం 1 ఎకరా భూమిని ప్రభుత్వానికి ఇచ్చారు. ఆ భూమిని రెవెన్యూ అధికారులు 786-2గా సబ్ డివిజన్ చేసి 3 సెంట్ల చొప్పున 20 మందికి ఇంటి పట్టాలు మంజూరు చేశారు. ఆ 20 మందిలో వీరచిన్నప్ప ఒకరు. తనకిచ్చిన సర్వే నెంబర్లు కాకుండా పక్కనే ఉన్న 786-1లో ఉన్న తమ అనుభవంలో ఉన్న స్థలాన్ని ఆక్రమించాడని తెలిపారు. తన అనుభవంలో ఉన్న 3 సెంట్ల స్థలాన్ని సరోజమ్మ, సువర్ణమ్మకు రిజిస్టర్ చేయించానని వెంకటరెడ్డి తెలిపారు.



వివరాలు వెల్లడిస్తున్న వెంకటరెడ్డి

మసీదు వద్ద ఎన్నికల ప్రచారం

రాయదుర్గం : పట్టణంలోని బళ్లారి రోడ్డులో అరబిక్ కళాశాల సమీపంలో ఉన్న మసీదు వద్ద శుక్రవారం రెండు ప్రధాన పార్టీల అభ్యర్థులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మసీదులో ప్రార్థన అనంతరం వెలుపలికి వస్తున్న ముస్లింలను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎంబి.చిన్నప్పయ్య, వైసిపి అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి కలిసి ఓట్లు అభ్యర్థించారు. ఎన్నికల్లో తమను గెలిపించాలని వారిని కోరారు. అభ్యర్థుల వెంట నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



మసీదు వద్ద ఓట్లు అభ్యర్థిస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి చిన్నప్పయ్య

కేతిరెడ్డి సమక్షంలో వైసిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

బిసి సామాజిక వర్గంలో మంచి పట్టున్న గడ్డం కుళ్లాయప్ప శుక్రవారం వైసిపిలో చేరారు. పట్టణంలోని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి నివాసంలో టిడిపి నాయకుడు గడ్డం కుళ్లాయప్ప, బడిగింజల రమణ, గడ్డం కుమార్, అక్బర్, ఆటోబాషాతో పాటు అనుచరులు వైసిపిలో చేరారు. వారికి కేతిరెడ్డి వైసిపి కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. గడ్డం కుళ్లాయప్ప మాట్లాడుతూ ధర్మవరం నియోజకవర్గంలో కేతిరెడ్డి చేసిన అభివృద్ధి పనులు చూసి వైసిపిలో చేరానన్నారు. గతంలో ఏ ఎమ్మెల్యే ఇంత అభివృద్ధి చేయలేదన్నారు. శాశ్వత తాగునీటి పథకం ద్వారా ప్రజల దాహార్తి తీరుస్తున్నారని, రైల్వే బ్రిడ్జిలు, రహదారులు, ఆసుపత్రులు, రిజర్వాయర్లు, ప్రభుత్వ పాఠశాలలు, తదితర అభివృద్ధి పనులు చేపట్టారన్నారు. అలాగే సిఎం జగన్ నవరత్నాలు పథకాలతో ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందించారన్నారు. కేతిరెడ్డి ప్రతిరోజూ గుడ్ మార్నింగ్ కార్యక్రమం నిర్వహించి ప్రజల ఇళ్ల వద్దకే వెళ్లి వారి సమస్యలు తెలుసుకుని వాటిని సత్వరమే పరిష్కరించారని తెలిపారు. కావున ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి కేతిరెడ్డిని భారీ మెజారిటీతో మరోమారు ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ వేముల జయరామిరెడ్డి, చేనేత నాయకులు గడ్డం శ్రీనివాసులు, కౌన్సిలర్ మాసపల్లి సాయికుమార్, నాయకులు నీలూరి ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.



కేతిరెడ్డి సమక్షంలో వైసిపిలో చేరిన గడ్డం కుళ్లాయప్ప, బిసి నాయకులు

జనసేనలో మాజీ కౌన్సిలర్ చేరిక

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

మాజీ కౌన్సిలర్ సరితాల దస్తగిరి శుక్రవారం జనసేనపార్టీలోకి చేరారు. పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్‌రెడ్డి సరితాల దస్తగిరికి జనసేన పార్టీ కండువావేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. జనసేన అధినేత పవన్‌కల్యాణ్ సిద్ధాంతాలు నచ్చి జనసేన పార్టీలోకి చేరానని దస్తగిరి తెలిపారు. పార్టీని నమ్మివచ్చిన వారికి తగిన ప్రాధాన్యత ఇస్తామని చిలకం భరోసా ఇచ్చారు.



చిలకం సమక్షంలో జనసేనలో చేరిన సరితాల దస్తగిరి

టిడిపి హామీలను ప్రజలు నమ్మరు

వైసిపి ఎంపీ అభ్యర్థి శంకరనారాయణ



కరపత్రం అందజేస్తున్న వైసిపి ఎంపీ అభ్యర్థి శంకరనారాయణ

ప్రజాశక్తి-అనంతపురం

టిడిపి మోసపూరిత హామీలను ప్రజలు నమ్మేస్థితిలో లేరని వైసిపి ఎంపి అభ్యర్థి శంకరనారాయణ అన్నారు. శుక్రవారం గార్లదిన్నె మండలం కనంపల్లి గ్రామంలో ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులుతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా కనంపల్లి గ్రామంలోని నల్లలమ్మ తల్లి ఆలయంలో వైసిపి నాయకులు కనంపల్లి నరేంద్రరెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి ఇచ్చే హామీలను ప్రజలు నమ్మొద్దన్నారు. ఎందుకంటే గతంలో కూడా చంద్రబాబు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక అమలు చేయకుండా మోసం చేశారని గుర్తు చేశారు. ముఖ్యంగా డ్వాక్రా, రైతు రుణమాఫీ అంటూ చెప్పి ఎక్కడైనా చేశాడా.. అని ప్రశ్నించారు. అదే ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను 99 శాతం అమలు చేసిన ఘనత సిఎం జగన్‌కే దక్కుతుందన్నారు. జగన్ అధికారంలోకి వచ్చాక సచివాలయాలు, వాలంటీర్ల వ్యవస్థలను తీసుకొచ్చి నేరుగా లబ్ధిదారుల ఇళ్ల వద్దకే సంక్షేమ పథకాలు తీసుకొచ్చారన్నారు. కావున టిడిపి నాయకులు చెప్పే మాయమాటలు నమ్మి టిడిపికి ఓటు వేసి మోసపోవద్దని సూచించారు. సంక్షేమ పథకాలు ఇంటి వద్దకే చేరాలంటే వచ్చే ఎన్నికల్లో కూడా ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి మరోసారి జగన్‌ను సిఎంను చేసుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, ప్రభుత్వ సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బిజెపిని భూస్థాపితం చేద్దాం : సిపిఎం



ఎన్నికల ప్రచారం చేస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-వజ్రకరూరు

రానున్న సార్వత్రిక ఎన్నికలో బిజెపిని భూస్థాపితం చేసి ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించుకుందామని సిపిఎం ఉరవకొండ, వజ్రకరూరు మండల కన్వీనర్లు మధుసూదన్, విరుపాక్షి, జిల్లా కమిటీ సభ్యులు బాలరంగయ్య, కృష్ణమూర్తి, రంగారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం ఉరవకొండలోని ఇందిరానగర్, వజ్రకరూరు మండల పరిధిలోని బోడిసాయిపల్లి, బోడిసాయిపల్లి తండా గ్రామాల్లో ఇండియా కూటమి అభ్యర్థులకు మద్దతుగా సిపిఎం నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి పదేళ్లుగా కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని టిడిపి, వైసిపి అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేవలం స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం టిడిపి, వైసిపిలు బిజెపికి రాష్ట్రాన్ని తాకట్టు పెట్టాయన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలతో రైతులు, పేద, బడుగులు, కార్మికులు, నిరుద్యోగులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. లౌకికదేశంలో మతాల పేరట చిచ్చు పెడుతూ వైషమ్యాలు, వైరుధ్యాలు సృష్టిస్తూ రాజకీయాలు చేస్తున్న బిజెపికి, ఆ పార్టీకి తొత్తులుగా ఉన్న వైసిపి టిడిపి పార్టీలను భూస్థాపితం చేద్దామని పిలుపునిచ్చారు. అలాగే ఇండియా కూటమి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు వై.మధుసూదన్‌రెడ్డి, మల్లికార్జునల హస్తం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రంగప్ప, తదితరులు పాల్గొన్నారు.

జగన్‌రెడ్డీ.. పింఛనుదారులపై కుట్రలు ఆపు..

టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్



వృద్ధుడిని ఓటు అభ్యర్థిస్తున్న టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్


సిఎం జగన్‌రెడ్డీ.. ఇకనైనా పండుటాకులు పింఛన్‌దారులపై కుట్రలు ఆపు.. లేకుండా పుట్టగతలుండవు..' అంటూ అనంతపురం అర్బన్ టిడిపి అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం నగరంలోని 4, 5వ డివిజన్ల పరిధిలోని రెవెన్యూ కాలనీ, రామచంద్ర నగర్, ఖాజానగర్, శ్రీనివాస్‌నగర్, చేపలగుంట ప్రాంతాల్లో ప్రచారం చేశారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ అధికారంలోకి వస్తే అమలు చేయనున్న పథకాలను వివరిస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ మేనిఫెస్టోపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలతోపాటు అన్నివర్గాలకూ మేలు చేసే విధంగా ఉందన్నారు. కాగా సిఎం జగన్ ఉద్దేశపూర్వకంగానే పింఛన్‌దారులను ఇబ్బంది పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కుట్ర పూరితంగానే పింఛన్ సొమ్మును బ్యాంకుల్లో వేసి వృద్ధులను ఇబ్బంది పెడుతున్నారని మండిపడ్డారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని, మీ కుట్రలకు ఎన్నికల్లోనే సమాధానం చెబుతారని ఆయన స్పష్టం చేశారు. మాజీ మేయర్ స్వరూప, దేరంగుల వెంకటాద్రి, టిడిపి నగర్ ప్రధాన కార్యదర్శి ముక్తియారు, టిడిపి మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్, కృష్ణం రఘు, జయప్రకాశ్, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

'చంద్రబాబు గెలుపు-పెన్షనర్ల పిలుపు' కరపత్రాలు విడుదల

అనంతపురం అర్బన్ టీడీపీ కార్యాలయంలో అర్బన్ టీడీపీ అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్‌తో కలిసి 'చంద్రబాబు గెలుపు-పెన్షనర్ల పిలుపు' అనే కరపత్రాలను రాష్ట్ర పెన్షనర్ల సంఘం నాయకులు విడుదల చేశారు. ఇందులో భాగంగా సీఎం జగన్‌ను ఎందుకు ఓడించాలి.. చంద్రబాబును గెలిపించాలన్న అంశాలపై వివరించారు. ఈ సందర్భంగా అఖిలభారత రాష్ట్ర పెన్షనర్ల సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి పూర్ణచంద్రరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు, సామాన్య ప్రజానికాన్ని, నడ్డి విరిచిన జగన్ ప్రభుత్వాన్ని చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్యశాఖ ఎన్‌జిఒ సంఘం మాజీ అధ్యక్షుడు నరసయ్య, అనంతపురం జిల్లా మాజీ అధ్యక్షుడు జయప్ప తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను గెలిపించుకుందాం

వై.మధుసూదన్‌రెడ్డి



కరపత్రం చూపుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి వై.మధుసూదన్‌రెడ్డి

ప్రజాశక్తి-వజ్రకరూరు

తొమ్మిది గ్యారెంటీలతో సంక్షేమ పాలన అందించే కాంగ్రెస్ పార్టీని రానున్న సార్వత్రిక ఎన్నికల్లో గెలిపించుకుందామని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వై.మధుసూదన్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం వజ్రకరూరు మండల పరిధిలోని జరుట్ల రాంపురం, పెద్దతండా, తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి కాంగ్రెస్ పార్టీ అధికారం చేపడితే చేపట్టే అమలు చేయనున్న 9 గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించారు. ముఖ్యంగా రైతు రుణమాఫీ, రైతులకు మద్దతు ధర, 2.25 లక్షల ఉద్యోగాలు, ఉపాధి కూలీకి రోజుకు రూ.400 కనీస వేతనం, వృద్ధులకు రూ.4వేలు, వితంతులకు రూ.6వేల పింఛన్, ప్రత్యేక హోదా, ఇల్లు లేని వారికి రూ.5లక్షలతో ఇళ్లు, కెజి నుంచి పిజి వరకూ ఉచిత విద్య అందించనున్నట్లు తెలిపారు. కాగా వజ్రకరూరు మండల కేంద్రంలో వై.నిఖిల్‌నాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి కండువాలు కప్పి ఆహ్వానించారు.

ప్రచారంలో దూసుకుపోతున్న సాకే శంకర్



ప్రజలకు అభివాదం చేస్తున్న సాకే శంకర్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

రాప్తాడు ఇండియా వేదిక కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సాకే శంకర్ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం రాప్తాడు నియోజకవర్గం ఆత్మకూరు మండలం, పంపనూరు తండా గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజనులు హారతులు, పూల జల్లి, డప్పు వాయిద్యాల నడుమ బంజారా నృత్య ప్రదర్శనలతో స్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి పదేళ్లలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌కే ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈకార్యక్రమంలో సాకే శంకర్ సతీమణి సాకే శ్రీలక్ష్మి, కుటుంబ సభ్యులు సాకే రామలక్ష్మి, జిన్నే పెద్దక్క, కాంగ్రెస్ నాయకలు జాన్‌వెస్లీ, శంకర్, సాకే సాయికుమార్, గోవిందు, వెంకటేశు, బిల్లే ముత్యాలు, చక్కెరప్ప ఆంజనేయులు, నాగేష్, నారాయణ, రమణ, తదితరులు పాల్గొన్నారు.

విధుల్లో 202 మంది వాలంటీర్లు

అనంతపురం కార్పొరేషన్ : అనంతపురం నగరపాలక సంస్థ పరిధిలోని 74 సచివాలయాల పరిధిలో 202 మంది వాలంటీర్లు మాత్రమే పని చేస్తున్నారని కమిషనర్ మేఘస్వరూప్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన తర్వాత కొంతమంది వాలంటీర్లు వివిధ పార్టీల తరఫున ప్రచారంలో పాల్గొన్న 11 మంది వాలంటీర్లను విధుల నుంచి తొలగించామన్నారు. 944 మంది స్వచ్ఛందంగా రాజీనామాలు చేశారన్నారు.

మోసం, వెన్నుపోటుకు బ్రాండ్ అంబాసిడర్ 'బాబు'

ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు విశ్వ, శంకరనారాయణ



ఓటర్లను అభ్యర్థిస్తున్న విశ్వేశ్వరరెడ్డి

ప్రజాశక్తి-వజ్రకరూరు

మోసం, వెన్నుపోటుకు బ్రాండ్ అంబాసిడర్ టిడిపి అధినేత చంద్రబాబు అని వైసిపి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు వై.విశ్వేశ్వరరెడ్డి, శంకరనారాయణ విమర్శించారు. శుక్రవారం వజ్రకరూరు మండలం కొనకొండ్ల గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా మెయిన్ రోడ్డుతోపాటు గ్రామంల్లో రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసి గెలిచే దమ్ము లేని చంద్రబాబు బిజెపి, జనసేనను కలుపుకుని ప్రజల వద్దకు వస్తున్నారన్నారు. అంతేగాకుండా అమలు చేయలేని అనేక హామీలు గుప్పిస్తూ మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. 2014 ఎన్నికల్లో 650కిపైగా హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు తర్వాత ఒక్క హామీని కూడా అమలు చేయకుండా మోసం చేశారని గుర్తు చేశారు. చంద్రబాబు పాలనలో జన్మభూమి కమిటీలు ప్రజలను పీల్చుకుతింటే, జగన్ అధికారంలోకి వచ్చాక అవినీతికి ఆస్కారం లేకుండా వాలంటీర్ల ద్వారా ఇళ్లకే సంక్షేమ పథకాలు అందించారన్నారు. ప్రస్తుతం కూడా అమలుకు సాధ్యమయ్యే హామీలను మేనిఫెస్టోలో చేర్చారన్నారు. చంద్రబాబు లాగా దొంగ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసే వ్యక్తి జగన్ కాదన్నారు. కాగా ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్‌కు కేవలం ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే ప్రజలకు కనిపిస్తారన్నారు.కరోనా సమయంలో నియోజవర్గ ప్రజలకు అందుబాటులో లేకుండా హైదరాబాద్, విజయవాడకే పరిమితమయ్యారని విమర్శించారు. ఇలాంటి వ్యక్తికి ఓటుతో గట్టిగా బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. తనను గెలిపిస్తే కొనకొండ్ల గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఇప్పటికే రూ.60 లక్షలు తాగునీటి కోసం కేటాయించామని, అవసరమైతే జడ్పీ నిధులతో శాశ్వత పరిష్కారాన్ని కృషి చేస్తామన్నారు. దీంతోపాటు గ్రామంలో అర్హత ఉండి ఇంటి స్థలం లేని వారికి కూడా ఇంటిస్థలాలు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. నియోజవర్గంలో దాదాపు రూ.2500 కోట్లతో సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు లబ్ధి చేకూర్చామని వివరించారు. కావున వచ్చే ఎన్నికల్లో ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

అలాగే విడపనకల్లు మండల పరిధిలోని ఎన్.తిమ్మాపురం గ్రామంలో ఎంపిపి కరణం పుష్పావతి భీమిరెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో వైసిపికి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచి సుశీల ఉమాశంకర్, ఎంపిటిసి ఓబులేష్, నాయకులు కరణం భీమిరెడ్డి, ధనుంజయరెడ్డి, శివారెడ్డి, హంపయ్య, ప్రసాద్, అశోక్‌రెడ్డి, మేకల భీమన్న, మాధవరెడ్డి, సురేష్‌యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

ఐదేళ్లుగా ప్రజాసేవ లక్ష్యంగా పని చేస్తున్న మీ అభిమాన నాయకులు, తమ నాన్న వైసిపి ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డిని గెలిపించాలని యువనేత వై.ప్రణయ్‌రెడ్డి అభ్యర్థించారు. శుక్రవారం ఉరవకొండలోని 12, 13వ వార్డుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు.

‘అనంత’తోనే శాంతి భద్రతల పరిరక్షణ


విలేకరులతో మాట్లాడుతున్న వెన్నపూస రవీంద్రారెడ్డి

ప్రజాశక్తి-అనంతపురం

అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో అభివృద్ధి తోపాటు శాంతిభద్రతల పరిరక్షణ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి అనంత వెంకట రామిరెడ్డితోనే సాధ్యమని వైసిపి నాయకులు వెన్నపూస రవీంద్రా రెడ్డి అన్నారు. శుక్రవారం నగరం లోని వైసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 40 సంవత్సరాల ఇండస్ట్రీ అని చెప్పుకునే చంద్రబాబు తన పార్టీ టికెట్‌ను ఎవరికైనా అమ్ముకునే సౌలభ్యం ఉందని ఎద్దేవా చేశారు. ఇందులో భాగంగానే అనంతపురం అర్బన్ టికెట్‌ను వేలంలో కొన్నట్లు దగ్గుబాటి ప్రసాద్ కొన్నాడన్నారు. ఇలా చేయడం వల్లే ప్రశాంతంగా ఉండే అనంతపురంలో అలజడులు సృష్టిస్తున్నారన్నారు. హత్యా రాజకీయాలు చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ధ్వజమెత్తారు. గతంలో ప్రసాద్‌రెడ్డిని హత్య చేయించింది కూడా దగ్గుపాటే అని ఆరోపించారు. హత్యా రాజకీయాలు చేసే దగ్గుపాటి అనంత వెంకటరామిరెడ్డిని విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. దగ్గుపాటి ప్రసాద్ చేష్టలను ప్రజలు గమనిస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు గోగుల పుల్లయ్య, చంద్రశేఖర్‌యాదవ్, ధనుంజయ్‌రెడ్డి, నాగేంద్రనాయక్, కిరణ్, ఆయూబ్, ఓబులేష్, సత్తార్, సిద్దార్థ్, రుద్ర, వెన్నపూస హరినాథ్‌రెడ్డి, శ్రీనాథ్, తదితరులు పాల్గొన్నారు.

ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలి

ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ వెంకటరమణబాబు

ప్రజాశక్తి-పామిడి

ఇండియా వేదిక తరపున జిల్లాలో పోటీ చేస్తున్న అభ్యర్థులను గెలిపించాలని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ బి.వెంకటరమణబాబు పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలోని పాత్రికేయులతో మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో ఎన్‌డిఎ కూటమి అభ్యర్థులను ఓడించి, ఇండియా వేదిక అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కాగా దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చాక దేశం దివాలా తీసిందన్నారు. ముఖ్యంగా పార్లమెంటు ఎన్నికల సందర్భంగా ఉద్దేశ పూర్వకంగానే ఆప్ అధ్యక్షులు, ఢిల్లీ సిఎం కేజ్రీవాల్‌ను అక్రమంగా అరెస్టు చేసిందన్నారు. ఇవన్నీ దేశ ప్రజలు గమనిస్తున్నారన్నారు. కాగా రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన హామీలు సాధించడంలో రెండు ప్రధాన పార్టీలు పూర్తిగా వైఫల్యం చెందాయన్నారు. వారి స్వార్థపూరిత రాజకీయ ప్రయోజనాల కోసం రాష్ట్రాన్ని తాకట్టు పెట్టారని విమర్శించారు. ఇకనైనా రాష్ట్ర ప్రజలు గమనించి ఇండియా వేదిక అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు నియోజకవర్గ కన్వీనర్ మహమ్మద్‌గౌస్, తదితరులు పాల్గొన్నారు.


విలేకరులతో మాట్లాడుతున్న ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ వెంకటరమణబాబు

వడదెబ్బపై అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-వజ్రకరూరు

ఎండలు తీవ్రమైన నేపథ్యంలో వడదెబ్బ తగలకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యసిబ్బంది సూచించారు. శుక్రవారం వ్యాసపురంలో రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నాగరంగయ్య ఉపాధి హామీ కూలీలకు వడదెబ్బపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 10 నుంచి సాయంత్రం నాలుగు గంటల మధ్య ఎండలో తిరగరాదన్నారు. ఒకవేళ తిరిగితే వడదెబ్బకు గురయ్యే అవకాశం ఉందన్నారు. నేరుగా ఎక్కువ సమయం ఎండలో పనిచేయడం వల్ల శరీరంలో నీరంతా చెమట రూపంలో వెళ్లిపోయి శరీరం నిర్జలీకరణకు గురై వడదెబ్బ తగులుతుందన్నారు. తద్వారా అధికజ్వరం, తలనొప్పి, మగతగా ఉండడం, అధిక దాహం, తూలుతూ నడవడం లాంటి లక్షణాలు ఉంటాయన్నారు. ఇలాంటి లక్షణాలు కనిపిస్తే నీడకు చేర్చి దుస్తులు వదులు చేయాలన్నారు. వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. కాగా మద్యపానం, ధూమపానం చేయరాదన్నారు. మసాలా తిండి జోలికి వెళ్లరాదని సూచించారు. అనంతరం కూలీలకు ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ శేఖర్, ఎఎన్‌ఎం సలీమాబేగం, సీఓ.భగవాన్‌దాస్, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.


వడదెబ్బపై కూలీలకు అవగాహన కల్పిస్తున్న వైద్యసిబ్బంది


మహిళలతో మాట్లాడుతున్న బండారు శ్రావణిశ్రీ

ఆదరించండి..అభివృద్ధి చేస్తాం.. : శ్రావణిశ్రీ

ప్రజాశక్తి-పుట్లూరు

వచ్చే ఎన్నికల్లో టిడిపికి ఓట్లు వేసి నన్ను గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు శ్రావణిశ్రీ అన్నారు. శుక్రవారం యల్లనూరు మండలంలోని వెన్నపూసపల్లి, దగ్గుపల్లి, గడ్డంవారిపల్లి, లింగారెడ్డిపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి అధికారంలోకి వస్తే అమలు చేయనున్న సూపర్ సిక్స్ పథకాలతోపాటు మేనిఫెస్టోను వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

కాగా మండలంలోని అరకటివేముల గ్రామానికి చెందిన భారత చైతన్య యువజన పార్టీ నాయకులు మీసాల నారాయణస్వామితో పాటు 30 కుటుంబాలు టిడిపిలో చేరాయి. వీరికి బండారు శ్రావణిశ్రీ కండువాలు కప్పి ఆహ్వానించారు.

నార్పల : మండల కేంద్రంలోని అంబేద్కర్‌కాలనీ, కోటవీధిలో టిడిపి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు బండారు శ్రావణిశ్రీ, అంబికా లక్ష్మీనారాయణకు మద్దతుగా శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ టిడిపి అధికారంలోకి వస్తే అమలు చేయనున్న పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అలం వెంకట నరసానాయుడు, ఆకుల ఆంజనేయులు, కొఆప్షన్ పీరా, జనసేన గంజికుంట రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో వైసిపి విస్తృత ప్రచారం

ప్రజాశక్తి-గుత్తి

మండలంలోని పలు గ్రామాల్లో వైసిపి నాయకులు శుక్రవారం విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైసిపి సీనియర్ నాయకులు బి.శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని కొత్తపేట, పాత కొత్తపేట, ఎంగిలబండ, మామిళ్లచెరువు గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఆర్.గురుమస్తాన్, కె.రమేష్‌నాయుడు, నాయకులు జి.గోవర్ధన్‌రెడ్డి, క్రషర్ మధుసూదన్‌రెడ్డి, బేడల వెంకటరాముడు, ప్రవీణ్‌కుమార్ యాదవ్, మల్లయ్యయాదవ్, సుభాష్‌రెడ్డి, విశ్వనాథరెడ్డి, ఎస్.రాముయాదవ్, అబ్దుల్ వహాబ్, కదిరప్ప, తదితరులు పాల్గొన్నారు.


ఓటర్లను అభ్యర్థిస్తున్న ఎమ్మెల్సీ శివరామిరెడ్డి

పామిడి : మండలంలోని కండ్లపల్లి, సొరకాయలపేట, దిగుతండా గ్రామాల్లో ఎమ్మెల్సీ శివరామిరెడ్డి శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించారు. కావున వచ్చే ఎన్నికల్లో వైసిపి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు శంకరనారాయణ, వై.వెంకటరామిరెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు పెమ్మక చెన్నకేశవరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, బోగాతి మురళీమోహన్‌రెడ్డి, నారాయణరెడ్డి, జోజోడే కుమార్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

టిడిపికి పెరుగుతున్న ప్రజాదరణ : పయ్యావుల

ప్రజాశక్తి-బెలుగుప్ప

నియోజకవర్గంలో టిడిపికి రోజురోజుకూ ప్రజాధరణ పెరుగుతోందని ఎమ్మెల్యే అభ్యర్థి కేశవ్ సోదరుడు పయ్యావుల శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం కౌకుంట్ల స్వగృహంలో వైసిపి సీనియర్ నాయకులు శివశంకర్, వెంకటేశ్వర్‌రెడ్డి, సోమశేఖర్‌రెడ్డి, రామిరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి కుటుంబాలు టిడిపిలో చేరాయి. ఈ సందర్భంగా వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాబలంతోనే త్వరలో జరిగే ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అందరూ ఐకమత్యంతో టిడిపి గెలుపునకు అహర్నిశలు కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు వెంకటరామిరెడ్డి, వన్నూరుస్వామి, కంచి రాముడు పాల్గొన్నారు.


పార్టీలోకి చేరిన వారితో పయ్యావుల శ్రీనివాసులు


సమావేశంలో మాట్లాడుతున్న ఆలూరు సాంబశివారెడ్డి

‘వీరా’ను గెలిపించి సెంటిమెంట్‌ను కొనసాగిద్దాం

శింగనమల : వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులును గెలిపించి శింగనమల సెంటిమెంట్‌ను నిలబెడదామని ప్రభుత్వ సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని వాసవీ కళ్యాణ మండపంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొన్ని దశాబ్దాలుగా శింగనమల నియోజకవర్గంలో ఏ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయం సాధిస్తారో రాష్ట్రంలో ఆ పార్టీ అధికారం చేపడుతుందన్నారు. కావున మనమందరం కష్టపడి పని చేసి ఎమ్మెల్యేగా వీరాంజనేయులు, ఎంపీ అభ్యర్థిగా శంకరనారాయణను గెలిపించడంతోపాటు జగన్‌ను సిఎంను చేసుకుందామన్నారు. ఈ సమావేశంలో నాయకులు బొమ్మన శ్రీరామిరెడ్డి, కంచిరెడ్డి భాస్కర్‌రెడ్డి, బండమీదపల్లి నరసింహారెడ్డి, నాగవర్ధన్‌రెడ్డి, అంజలీరెడ్డి, అలిబాషా, శివశంకర్‌రెడ్డి, డీలర్ భాస్కర్‌రెడ్డి, మల్లికార్జునరెడ్డి, ఎన్.వి నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

నేడు నార్పలలో వైసిపి ప్రచారం

నార్పల : మండల కేంద్రంలో శనివారం వైసిపి ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ నార్పల సత్యనారాయణరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రచారంలో వైసిపి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు వీరాంజనేయులు, శంకరనారాయణతోపాటు ప్రభుత్వ సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి పాల్గొననున్నట్లు తెలిపారు. కావున మండలంలోని నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని కోరారు.

పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి సమయం పొడిగించాలి

అనంతపురం క్రైం : ఉద్యోగుల పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి సమయం పొడిగించాలని నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కరణం హరికృష్ణ, మాగంటి శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఈనెల 5న నీట్ పరీక్ష ఉండటం, ఎన్నికల శిక్షణ తరగతులకు ఉద్యోగులు హాజరవ్వటం వంటి కారణాల వల్ల పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవటానికి తగు సమయం ఇవ్వాలన్నారు. అంతేగాకుండా పోస్టల్ బ్యాలెట్ వినియోగంపై ఉద్యోగుల్లో అనుమానాలు ఉన్నాయన్నారు. వాటిని నివృత్తి చేయాలని కోరారు.

పలువురు టిడిపిలో చేరిక

గుత్తి : మున్సిపాలిటీ పరిధిలోని చెట్నేపల్లికి చెందిన వైసిపి నాయకులు శుక్రవారం టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా టిడిపిలో చేరిన రాజేంద్రనాథ్‌గౌడ్, యల్లప్ప గౌడ్‌తోపాటు పలువురికి ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మనూరు జయరామ్ సోదరుడు గుమ్మనూరు నారాయణ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మనూరు జయరామ్, ఎంపీ అభ్యర్థి అంబిక లక్ష్మీనారాయణ గెలుపుకు కృషి చేస్తామని పార్టీలో చేరిన తెలిపారు. ఈకార్యక్రమంలో సర్పంచి పి.భరత్‌కుమార్, నాయకులు కరిడికొండ సూరి, తిమ్మప్ప, వెం

జితేంద్రగౌడ్‌కు సన్మానం

గుత్తి : మాజీ ఎమ్మెల్యే ఆర్.జితేంద్రగౌడ్‌ను ఈడిగ సంఘం నాయకులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎంపిక కావడం పట్ల అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈడిగ సంఘం నాయకులు శ్రీరాములు, వెంకటేశ్వర్లు, రామకృష్ణ, రాజుగౌడ్, నరసింహులు, గణేష్, ఉపేంద్ర, వెంకటరాముడు, రామాంజనేయులు, బాలచంద్ర, మల్లికార్జున, ధనంజయ, మల్లి, చిన్నా, ఈశ్వర్, జితేంద్ర, ఎపి బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కెఇ.సురేష్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.